కూటమి ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలను పరిష్కరించే దిశగా ముందుకు సాగుతోంది.2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు ఓపీఎస్ వర్తింపజేయడం, వివిధ సొసైటీలు, కార్పొరేషన్లలో పనిచేస్తున్న సుమారు 15 వేల మంది ఉద్యోగుల పదవీ విరమణ వయస్సును 60 నుంచి 62 ఏళ్లకు పెంచడం చారిత్రాత్మక నిర్ణయాలు.



ఆలపాటి రాజేంద్రప్రసాద్, ఎమ్మెల్సీ

గురువారం 25.06.2026

INK OF TRUTH

# జర్నలిస్ట్ ఫైల్

తెలుగు దినపత్రిక

సంపుటి - 34 సంచిక - 64 www.journalistfile.com పేజీలు 8 వెల : రూ.5.00






# జొన్నగిరి ఇక 'స్వర్ణగిరి'

## రాష్ట్రంలో సువర్ణాధ్యాయం ప్రారంభం

- ఏపీలో పండని పంటలు లేవు... దొరకని ఖనిజాలు లేవు
- సీమకు పునర్ వైభవం... చరిత్ర పునరావృతం
- సీమకు గ్రోత్ ఇంజన్‌గా జొన్నగిరి గోల్డ్ ఫీల్డ్స్
- ఆభరణాల తయారీకి జ్యుయలరీ పార్క్ ఏర్పాటు చేస్తాం
- జొన్నగిరి గోల్డ్ మైనింగ్ ప్రాజెక్టు ప్రారంభోత్సవ సభలో సీఎం చంద్రబాబు



జొన్నగిరి(జర్నలిస్ట్ ఫైల్) :రాష్ట్రంలో సువర్ణాధ్యాయం ప్రారంభమైందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పారు. జొన్నగిరి గోల్డ్ ఫీల్డ్సులో బంగారం వెలికితీతతో సీమకు పునర్ వైభవం రానుందని అన్నారు. బుధవారం సీఎం చంద్రబాబు కర్నూలు జిల్లా పత్తికొండ నియోజకవర్గంలోని జొన్నగిరిలో పర్యటించారు. జొన్నగిరి గోల్డ్ ఫీల్డ్సులో జియో మైసూర్ – డెక్కన్ గోల్డ్ మైన్స్ సంస్థలు ఏర్పాటు చేసిన గోల్డ్ మైనింగ్ ప్రాజెక్టును ప్రారంభించారు. ప్లాంట్ విస్తరణలో భాగంగా రెండో యూనిట్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. బంగారం శుద్ధి కోసం బంగారు ఖనిజంతో కూడిన మట్టిన తీసుకెళ్లే భారీ వాహనాలను జెండా ఊపి ప్రారంభించారు. మైనింగ్ జరిగే ప్రాంతంలో భారీ వాహనాలు నడిపేలా సిమ్యులేటర్ యంత్రాలపై మహిళలకు, యువతకు శిక్షణ ఇచ్చే కేంద్రాన్ని సీఎం సందర్శించారు. రూ.405 కోట్ల పెట్టుబడితో జొన్నగిరిలో జియో మైసూర్ సర్వీసెస్, డెక్కన్ గోల్డ్ మైన్స్ సంస్థలు బంగారాన్ని మైనింగ్ చేసి, ప్రాసెస్ చేసి విక్రయించనున్నారు. జొన్నగిరి గోల్డ్ ఫీల్డ్సులో తొలి ఏడాది 400 కేజీలతో మైనింగ్ ప్రారంభించి తదుపరి దశలో 900 కేజీలు, అనంతరం 2 టన్నుల వరకూ బంగారాన్ని ఉత్పత్తి చేసే ప్రాజెక్టును సీఎం ప్రారంభించారు. జియో మైసూర్ – డెక్కన్ గోల్డ్ మైన్స్ సంస్థలు జొన్నగిరిలో తవ్వకాలు జరిపి ముడి ఖనిజం నుంచి బంగారం ఉత్పత్తి చేసే ప్రక్రియను ముఖ్యమంత్రి స్వయంగా పరిశీలించారు. ఉత్పత్తి యూనిట్లోని వేర్వేరు విభాగాలను పరిశీలించారు. బంగారు బిస్కట్లు సహా వివిధ రూపాల్లోని తుది ఉత్పత్తుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. మైనింగ్ నుంచి తుది ఉత్పత్తి వరకూ జరిగే ప్రక్రియలను జియో మైసూర్ సంస్థ చైర్మన్ ప్రభాకరన్, ఎండీ నవీన్ లాల్ చంద్ర సీఎం చంద్రబాబుకు వివరించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలను ఉద్దేశించి

**రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి సహకరించేలా జొన్నగిరి బంగారాన్ని స్థానిక వ్యాపారులకే విక్రయిస్తామన్న గోల్డ్ మైనింగ్ ప్రాజెక్ట్ యాజమాన్యం**

• వివరాలు 2 లో

# మార్పు కోసం... విద్యనే ఆయుధంగా ఎంచుకున్నా!



కొక్కిలిగడ్డ (అవనిగడ్డ) (జర్నలిస్ట్ ఫైల్) : సమాజంలో మార్పు తెచ్చేందుకే నేను అత్యంత కఠినమైన విద్యాశాఖను ఎంచుకున్నాను. దీనిని నేను ఛాలెంజ్ గా స్వీకరించాను. విద్యావ్యవస్థలో మార్పు తేవడం ఉపాధ్యాయుల సహకారంతోనే సాధ్యమవుతుంది. దేశంలోనే ఆదర్శవంతంగా ఏపీ మోడల్ ఎడ్యుకేషన్ తీసుకురావాలన్నది నా ధ్యేయం, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, అధికారుల సమష్టి కృషితోనే ఇది సాధ్యమవుతుందని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.

మిగతా 2లో...

- అంతా కలిసి ఏపీ మోడల్ డ్యుకేషన్ సాధిద్దాం
- విద్యార్థులు చదవకపోతే ముఖ్యమంత్రి నాకు మైనస్ మార్కులు వేస్తారు
- మోపిదేవి హైస్కూలు నూతన భవనాల ప్రారంభోత్సవంలో విద్యా శాఖ మంత్రి లోకేష్



# కార్మికుల పక్షాన ప్రభుత్వం



- వేతనాల పెంపు కోరినందుకు ఉద్యోగాలు తొలగించడం అన్యాయం
- ఒక్క కార్మికుడిని కూడా తగ్గించినా అంగీకరించబోమన్న మంత్రి
- కార్మికులతో కలిసి ఆందోళనలో పాల్గొన్న మంత్రి దుర్గేష్

2 లో

# మత్స్యకారులకు ప్రజాప్రభుత్వం అండ

- పులిగడ్డలో మత్స్యకార కుటుంబాలతో మంత్రి లోకేష్ ఆత్మీయ భేటీ
- సమస్యలు అడిగి తెలుసుకుని పరిష్కారానికి హామీ



పులిగడ్డ (జర్నలిస్ట్ ఫైల్) : రాష్ట్రంలో మత్స్యకార కుటుంబాలకు ప్రజాప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ భరోసా ఇచ్చారు. బుధవారం కృష్ణా జిల్లా పర్యటనలో భాగంగా అవనిగడ్డ మండలం పులిగడ్డ పల్లెపాలెంలోని మత్స్యకార కుటుంబాలతో నారా లోకేష్ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పులిగడ్డ పల్లెపాలెంలోని నాయుడు వెంకటేశ్వరరావు, ఆయన సతీమణి మౌనిక, సింగోతు సుధీర్, సతీమణి శివపార్వతితో పాటు ఎస్.నరసింహస్వామి, కే.మశేన్ రావులతో మాట్లాడారు.

మిగతా 2లో...

# క్రీడా వ్యవస్థకు పునర్జీవం



- ఖేలో ఇండియా కింద రూ.75 కోట్లతో ఆధునిక వసతులు
- ఉద్యోగ రిజర్వేషన్లు 3 శాతానికి పెంపు.. 819 మందికి ఉద్యోగాలు
- మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో క్రీడలు, యువజన సేవల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ అనేక కీలక కార్యక్రమాలను అమలు చేసినట్లు

మిగతా 2లో...

# వెలుగుల బాటలో ఏపీ..!

- విద్యుత్ మౌలిక వసతుల అభివృద్ధికి రూ.6 వేల కోట్లు
- విద్యుత్ రంగంలో రెండేళ్లలో గణనీయ ప్రగతి
- ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందిస్తున్నాం
- ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్



అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) : రాష్ట్రంలో విద్యుత్ రంగాన్ని బలోపేతం చేస్తూ ప్రజలకు నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు.

మిగతా 2లో...

# అరుదైన వ్యాధిగ్రస్తులకు భరోసా... రాష్ట్ర ప్రభుత్వ కొత్త పాలసీ !

- విశాఖ, కర్నూలు, తిరుపతిలో రిఫరల్ సెంటర్ల ఏర్పాటు పరిశీలన
- విజయవాడ ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీగా తీర్చిదిద్దనున్న ప్రభుత్వం
- వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్



విజయవాడ (జర్నలిస్ట్ ఫైల్) : అరుదైన వ్యాధులతో బాధపడుతున్న రోగులకు మెరుగైన వైద్యం, ఆర్థిక భరోసా, ప్రత్యేక సంరక్షణ అందించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర పాలసీని రూపొందించనున్నట్లు వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రకటించారు. విజయవాడలోని డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయంలో బుధవారం నిర్వహించిన 'అరుదైన వ్యాధులు – నిర్ధారణ, చికిత్స అందించేందుకు ఉన్న మార్గాలు, భాగస్వామ్యుల అభిప్రాయాల సేకరణ' సదస్సులో ఆయన వర్చువల్‌గా పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో ఆర్థిక స్థోమత లేకపోవడం లేదా వ్యాధి అరుదైనదనే కారణంతో ఏ ఒక్క రోగి కూడా చికిత్సకు దూరం కాకూడదన్నదే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా విశాఖపట్నం, కర్నూలు, తిరుపతిలో ఒక్కొక్కటి చొప్పున

మిగతా 3లో...

# రూ.1000 కోట్లతో ఆదరణ 3.0



అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) : సమాజంలో సగానికిపైగా ఉన్న బీసీలను రాజకీయ, ఆర్థిక, సామాజిక రంగాల్లో అగ్రస్థానంలో నిలపడం కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ శాఖ మంత్రి ఎస్. సవిత తెలిపారు. అమరావతిలోని సచివాలయంలో బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ శాఖ రెండేళ్ల ప్రగతిపై నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ, గత మూడు బడ్జెట్లలో బీసీ సంక్షేమానికి వరుసగా రూ. 39 వేల కోట్లు, రూ. 47 వేల కోట్లు, రూ. 51 వేల కోట్లు కేటాయించామని చెప్పారు. బీసీల అభ్యున్నతికి దేశంలోనే తొలిసారిగా బీసీ రక్షణ చట్టం తీసుకొస్తున్నామని వెల్లడించారు.

రాష్ట్రంలో ప్రస్తుతం 109 బీసీ గురుకులాలు పనిచేస్తుండగా, కొత్తగా మరో 10 గురుకులాలను ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి తెలిపారు. రూ. 500 కోట్లతో ఎంజేపీ గురుకులాలకు శాశ్వత భవనాలు నిర్మించనున్నామని, నీట్, ఐఐటీ ప్రవేశాలకు ప్రత్యేక శిక్షణ కోసం రెండు ఎక్సలెన్స్ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. బీసీ విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు క్రీడలు, చెస్ వంటి రంగాల్లో ప్రోత్సాహం అందిస్తున్నామని పేర్కొన్నారు. బీసీ హాస్టళ్లలో విద్యార్థులకు సొంతింటిని తలపించే వసతి, ఆహార సౌకర్యాలు కల్పించేందుకు మౌలిక వసతుల అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేసినట్లు వివరించారు.

మిగతా 3లో...

# భక్తుడికి.. భగవంతుడికి వారధి మనమిత్ర

- టికెట్ బుకింగ్‌ల కోసం క్యూలకు చెక్
- వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ఆలయాలకు రూ.22.26 కోట్ల రాబడి
- 30 శాతం టికెట్లను మనమిత్ర ద్వారానే బుక్ చేసుకుంటున్న భక్తులు
- ఆలయాల వద్ద మనమిత్ర కోసం ప్రత్యేక సేవా కేంద్రాలు
- రోజురోజుకీ మనమిత్రకు పెరుగుతున్న ఆదరణ



అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) : ప్రజలకు ఎలాంటి అంతరాయాలు లేకుండా కేవలం వారి మొబైల్ ఫోనులోని వాట్సాప్ ద్వారానే అన్ని సేవలు అందించాలన్న సదాయశంయతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ఇప్పుడు రాష్ట్రంలోని ప్రధాన ఆలయాలకు కాసుల వర్షం కురిపిస్తోంది. తిరుమల శ్రీవారి ఆలయం మినహా రాష్ట్రంలోని దేవాదాయశాఖ పరిధిలో ఉన్న 21 ప్రధాన ఆలయాలకు మనమిత్ర ద్వారా దర్శనం, సేవల టికెట్ల బుకింగ్ చేసుకునే భక్తుల సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. ఈ ఆలయాలకు మనమిత్ర ద్వారా ఇప్పటి వరకు రూ. 22.26 కోట్ల ఆదాయం సమకూరింది. ఇందులోనూ గత మే 11వ తేదీ నుంచి జూన్ 11వ తేదీ వరకు నెల రోజుల వ్యవధిలోనే వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ఈ ఆలయాలకు రూ. 12.91 కోట్ల ఆదాయం సమకూరింది. ఆలయాల్లో దర్శన టికెట్లు, ఆర్జిత సేవా టికెట్లు, తలనీలాల సమర్పణ, ఈ–హుండీ ద్వారా కానుకలు సమర్పించడం ద్వారా ఆలయాలకు ఈ ఆదాయం సమకూరింది.

**ఆరు ఆలయాలకు అధిక ఆదాయం :** ఈ 21 ఆలయాల్లో ఆరు ప్రధాన ఆలయాలకు మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా అధిక ఆదాయం సమకూరింది. శ్రీకాళహస్తిలోని శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆయలానికి భక్తులు మనమిత్ర ద్వారా బుక్ చేసుకున్న దర్శనం, సేవలు, తలనీలాలు, ఈ–హుండీ కానుకల రూపేణా నెల రోజుల్లో రూ. 3.39 కోట్ల మేర ఆదాయం సమకూరింది. అన్నవరం శ్రీవీర వెంకట సత్యనారాయణ స్వామి దేవస్థానం ఆలయానికి రూ. 2 కోట్లకు పైగా ఆదాయం సమకూరింది.

మిగతా 3లో...

# క్రీడా వ్యవస్థకు పునర్జీవం



(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. అమరావతి సచివాలయంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో యువత, క్రీడాకారుల భవిష్యత్తుకు బలమైన పునాది ఏర్పడిందన్నారు. గత ప్రభుత్వ హయాంలో నిర్వీర్యమైన క్రీడా వ్యవస్థను పునరుద్ధరించి మౌలిక వసతుల కల్పన, క్రీడాకారుల ప్రోత్సాహం, యువత సాధికారత లక్ష్యంగా సమగ్ర చర్యలు చేపట్టినట్లు వివరించారు.

విజయనగరం విజ్జీ స్టేడియం, తిరుపతి శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో మల్టీపర్పస్ ఇండోర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లను పూర్తి చేసి ప్రారంభించామని మంత్రి తెలిపారు. ఖేలో ఇండియా పథకం కింద రూ. 75 కోట్లతో విజయవాడ, కుప్పం, శ్రీకాకుళం, రాజమహేంద్రవరం, గుంటూరులో ఆధునిక క్రీడా మౌలిక వసతుల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని చెప్పారు. అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించిన క్రీడాకారులకు రూ. 5.60 కోట్ల నగదు ప్రోత్సాహకాలు, వివిధ క్రీడా విభాగాల్లో ప్రతిభ కనబరిచిన 429 మందికి రూ. 19 కోట్ల ప్రోత్సాహకాలు అందించినట్లు వెల్లడించారు. క్రీడాకారుల ఉద్యోగ రిజర్వేషన్లను 2 శాతం నుంచి 3 శాతానికి పెంచడంతో రెండేళ్లలో 819 మంది ప్రభుత్వ ఉద్యోగాలు పొందారని పేర్కొన్నారు.

నియోజకవర్గ స్థాయిలో క్రీడా వికాస కేంద్రాల నిర్మాణానికి ప్రాధాన్యత ఇచ్చామని, ఇప్పటివరకు 46 కేంద్రాలు పూర్తికాగా మరో 91 కేంద్రాల పనులు పురోగతిలో ఉన్నాయని తెలిపారు. అమరావతి ఛాంపియన్‌షిప్‌లు, పారా బ్యాడ్మింటన్, బీచ్ వాలీబాల్, బీచ్ కబడ్డీ వంటి జాతీయ స్థాయి పోటీలను విజయవంతంగా నిర్వహించినట్లు చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించేందుకు రాష్ట్రవ్యాప్తంగా 31 క్రీడా విభాగాల్లో లీగ్ పోటీలను నిర్వహిస్తున్నామని, విశాఖపట్నం, కాకినాడ, తిరుపతిలో మూతపడిన క్రీడా అకాడమీలను తిరిగి ప్రారంభించి 13 క్రీడా విభాగాల్లో శిక్షణ అందిస్తున్నట్లు వెల్లడించారు.

యువజన సేవల విభాగం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా యువజన ఉత్సవాలు, వికసిత భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్, వ్యక్తిత్వ వికాసం, కెరీర్ కౌన్సెలింగ్ కార్యక్రమాలను నిర్వహించి లక్షలాది మంది యువతకు ప్రయోజనం చేకూర్చినట్లు మంత్రి తెలిపారు. ఆంధ్ర యువ సంకల్ప్ కార్యక్రమం ద్వారా యువతలో సామాజిక బాధ్యతను పెంపొందించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టామని చెప్పారు. మాదకద్రవ్యాల దుర్వినియోగం, సైబర్ నేరాలు, మహిళల భద్రతపై 593 అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, 2,820 యువజన క్లబ్‌లను ఏర్పాటు చేసినట్లు వివరించారు. అనంతరం 2026 ఆంధ్ర యువసంకల్ప్-2కే26 గోడపత్రికను విడుదల చేశారు. సమావేశంలో యువజన సంక్షేమం, క్రీడల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్, శాప్ ఎండీ భరణి తదితరులు పాల్గొన్నారు.

# వెలుగుల బాటలో ఏపీ..!

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్ర సచివాలయంలో బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గత ప్రభుత్వ విధానాల వల్ల విద్యుత్ రంగం తీవ్ర ఆర్థిక సంక్షోభంలో చిక్కుకుపోయిందని, అయితే రెండేళ్లలో పరిస్థితిని గణనీయంగా మెరుగుపరిచామని చెప్పారు. రాష్ట్ర విభజన అనంతరం విద్యుత్ కొరతతో ఇబ్బందులు ఎదుర్కొన్న ఆంధ్రప్రదేశ్‌ను 2014-19 మధ్య మిగులు విద్యుత్ రాష్ట్రంగా మార్చిన ఘనత చంద్రబాబు నాయకత్వానిదేనని పేర్కొన్నారు.

గత ప్రభుత్వ హయాంలో విద్యుత్ చార్జీలు తొమ్మిది సార్లు పెంచి ప్రజలపై రూ. 32 వేల కోట్లకు పైగా భారం మోపారని మంత్రి విమర్శించారు. విద్యుత్ సంస్థల అప్పులు రూ. 72 వేల కోట్ల నుంచి రూ. 1.12 లక్షల కోట్లకు పెరిగాయని, ప్రాజెక్టుల ఆలస్యం, పరిపాలనా లోపాలు, అనాలోచిత నిర్ణయాల కారణంగా విద్యుత్ రంగానికి లక్ష కోట్ల రూపాయలకు పైగా నష్టం వాటిల్లిందన్నారు. కృష్ణపట్నం, విజయవాడ థర్మల్ ప్రాజెక్టుల ఆలస్యంతో వేల కోట్ల రూపాయల అదనపు భారం పడిందని, గ్రీన్ ఎనర్జీ రంగంలో పెట్టుబడిదారుల విశ్వాసం దెబ్బతినేలా చర్యలు తీసుకున్నారని ఆరోపించారు.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యుత్ కొనుగోలు వ్యయాన్ని గణనీయంగా తగ్గించామని రవికుమార్ తెలిపారు. యూనిట్ విద్యుత్ కొనుగోలు ధరను రూ. 5.42 నుంచి రూ. 4.90కు తగ్గించి ప్రజాధనాన్ని ఆదా చేశామని చెప్పారు. రైతులకు పగటి పూట తొమ్మిది గంటల ఉచిత విద్యుత్, గృహ, వాణిజ్య, పారిశ్రామిక వినియోగదారులకు 24 గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరా అందిస్తున్నామని వివరించారు. గత రెండేళ్లలో విద్యుత్ చార్జీలను ఒక్క రూపాయి కూడా పెంచలేదని, రాబోయే మూడేళ్లలో కూడా పెంపు లేకుండా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారని వెల్లడించారు. ట్రూ-అప్ చార్జీల భారం నుంచి వినియోగదారులను కాపాడేందుకు ప్రభుత్వం వేల కోట్ల రూపాయల భారం భరించిందన్నారు.

రాష్ట్రంలో గ్రీన్ ఎనర్జీ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని మంత్రి తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ-2024 ద్వారా సోలార్, విండ్, పంప్డ్ స్టోరేజ్, గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమోనియా వంటి రంగాలకు ప్రోత్సాహకాలు అందిస్తున్నామని చెప్పారు. ఇప్పటికే 98 గిగావాట్ల సామర్థ్యానికి అనుమతులు మంజూరు చేయగా, రూ. 6 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు ఆకర్షించామని వెల్లడించారు. భవిష్యత్తులో 160 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి కేంద్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దడమే లక్ష్యమన్నారు. ఈ రంగంలో సుమారు రూ. 10 లక్షల కోట్ల పెట్టుబడులు, 7.5 లక్షల ఉద్యోగాల కల్పనకు అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు.

విద్యుత్ మౌలిక వసతుల అభివృద్ధి కోసం రూ. 6 వేల కోట్లతో సబ్‌స్టేషన్లు, ట్రాన్స్‌మిషన్ లైన్ల నిర్మాణం చేపడుతున్నామని రవికుమార్ తెలిపారు. విశాఖపట్నంలో రూ. 1,200 కోట్లతో అండర్‌గ్రౌండ్ కేబులింగ్ పనులు ప్రారంభించామని, భవిష్యత్తులో తీరప్రాంతంలోని ఇతర ప్రాంతాలకు కూడా ఈ సదుపాయాన్ని విస్తరించే యోచనలో ఉన్నామని చెప్పారు. పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని కొత్త సబ్‌స్టేషన్లు, డీటీఆర్‌లు ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. ట్రాన్స్‌మిషన్, డిస్ట్రిబ్యూషన్ నష్టాలను తగ్గించడంతో పాటు విద్యుత్ బిల్లుల వసూళ్ల సామర్థ్యాన్ని కూడా గణనీయంగా పెంచినట్లు తెలిపారు.

ప్రధానమంత్రి సూర్యఘర్ పథకం ద్వారా రాష్ట్రానికి 20 లక్షల కనెక్షన్లు కేటాయించబడగా, ఇప్పటివరకు లక్షన్నర మందికి పైగా సౌర రూఫ్‌టాప్ వ్యవస్థలు ఏర్పాటు చేసినట్లు మంత్రి వెల్లడించారు. ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు ఈ పథకాన్ని ఉచితంగా అమలు చేస్తున్నామని, త్వరలో బీసీలకు కూడా విస్తరించనున్నట్లు చెప్పారు. అలాగే పీఎం కుసుమ్ పథకం ద్వారా వ్యవసాయ పంపుసెట్లను సౌర విద్యుత్‌తో నడిపే కార్యక్రమం చేపట్టామని వివరించారు. ఆక్వా రైతులకు యూనిట్ విద్యుత్‌ను రూ. 1.50కే అందిస్తున్నామని, చేతివృత్తుల వారికి, పవర్‌లూమ్స్, సెలూన్లు, ధోభీఘాట్లు, స్వర్ణకారులకు రాయితీ విద్యుత్ అందిస్తున్నామని తెలిపారు.

విద్యుత్ శాఖ ఉద్యోగుల సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి పేర్కొన్నారు. గతంలో జీతాల కోసం ఉద్యోగులు ఆందోళనలు చేసే పరిస్థితి ఉండేదని, ప్రస్తుతం ప్రతి నెలా మొదటి తేదీకే జీతాలు అందుతున్నాయని చెప్పారు. శాఖను మరింత బలోపేతం చేసేందుకు త్వరలో ఇంజినీర్ల నియామకాలకు నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు వెల్లడించారు. . సమావేశంలో ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ విద్యుత్ రంగంలో రెండేళ్ల ప్రగతిపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ అందించగా, వివిధ విద్యుత్ సంస్థల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# జొన్నగిరి ఇక 'స్వర్ణగిరి'



(మొదటి పేజీ తరువాయి)

ఏర్పాటు చేసిన సభలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ..."రాష్ట్ర చరిత్రలో సువర్ణ అధ్యాయం మొదలైంది. ఈ సువర్ణ అధ్యాయానికి రతనాల సీమ రాయలసీమ కేంద్రమైంది. దేశంలోనే అతిపెద్ద ప్రైవేట్ రంగ గోల్డ్ మైనింగ్ ప్రాజెక్టును లాంచ్ చేయడం శుభపరిణామం. విస్తరణ యూనిట్ కు శంకుస్థాపన చేసుకున్నాం. ఈ ప్రాజెక్ట్ చేపట్టిన సంస్థల యాజమాన్యాలకు, ఉద్యోగులకు, కార్మికులకు అభినందనలు. జొన్నగిరి ఘనత నేటిది కాదు. ఈ ప్రాంతానికి ఎంతో చరిత్ర ఉంది. ఈ ప్రాంతాన్ని సువర్ణగిరి అని పిలిచేవారు. అశోకుడి కాలంలో ప్రసిద్ధి చెందిన ప్రాంతంగా ఉన్న సువర్ణగిరే ఈనాటి జొన్నగిరి. వందల సంవత్సరాల క్రితమే ఈ ప్రాంతం బంగారం, రత్నాలతో నిండింది. ఇక్కడకు దగ్గరలో లభించిన అశోకుడి ఎర్రగుడి శాసనాలు ఈ ప్రాంత వైభవాన్ని చెబుతున్నాయి. రాయలసీమ అంటేనే రతనాల సీమ. శ్రీకృష్ణదేవరాయుల కాలంలో సీమలో రత్నాలు రాసులుగా పోసి అమ్మేవారు. ప్రపంచానికి కోహినూర్ వజ్రాన్ని అందించిన ఘనత మన రాష్ట్రానిదే. కాలక్రమేణా రాయలసీమ ఎడారిగా మారే పరిస్థితులు తలెత్తాయి. ప్రాజెక్టులు పూర్తి చేసి, సాగునీరు ఇచ్చి సీమకు మళ్లీ జీవం పోశాం. గోల్డ్ మైనింగ్ తో సీమకు పూర్వ వైభవం వస్తుంది. ఈ ప్రాంతానికి జొన్నగిరి బదులు స్వర్ణగిరి అని పేరు పెట్టుకుందాం. 2047కు దేశాన్ని వికసిత్ భారత్ గా తయారు చేయాలన్నది ప్రధాని మోదీ కల. మన రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రగా తయారు చేయాలన్నది నా ఆశయం."అని ముఖ్యమంత్రి చెప్పారు.

**ఏపీ అంటే రత్నగర్భ :** "ఇక్కడ గోల్డ్ మైన్ వచ్చింది. ఇక్కడి ప్రజల జీవితాలు స్వర్ణమయం కావాలి, ఈ గ్రామాన్ని దత్తత తీసుకుని స్వర్ణగిరి మోడల్ విలేజ్ గా అభివృద్ధి చేస్తారు. రాయలసీమను రతనాల సీమగా తయారు చేస్తామని చెప్పిన మాటను నెరవేర్చుకుంటున్నాం. స్వర్ణగిరి గ్రామం నుంచే ఈ ప్రణాళిక ప్రారంభం అయ్యింది. ఇక దేశమంతా స్వర్ణగిరి గోల్డ్ ఫీల్డ్ గురించే మాట్లాడుతుంది. దేశం ఇప్పుడు 800 కిలోల బంగారాన్ని దిగుమతి చేసుకుంటోంది. చమురు తర్వాత ఇదే అతిపెద్ద దిగుమతి. బంగారం అంటే మనందరికీ ఎంతో మమకారం. బంగారం ఉంటే మనకు గౌరవంగా భావిస్తాం. తొలి ఏడాది 400 కిలోలు నుంచి ప్రారంభించి 50 మెట్రిక్ టన్నుల బంగారం ఉత్పత్తికి చేరుకుంటాం. ఏటా ఉత్పత్తి అయ్యే బంగారంతో విదేశాల నుంచి దిగుమతి చేసుకునే మొత్తంలో కొంత మేరైనా తగ్గుతుంది. దీంతో విదేశీ మారక నిల్వల్ని కొంత కాపాడుకోవచ్చు. స్థానిక యువతకు కూడా పెద్ద ఎత్తున ఉద్యోగాలు కూడా వస్తాయి. ఈ గోల్డ్ మైన్ ప్రాజెక్ట్ ఈ ప్రాంత అభివృద్ధికి ఒక గ్రోత్ ఇంజిన్ అవుతుంది. బంగారం ఎక్కడికో తరలించి ఆభరణాలు తయారు చేసే బదులు ఇక్కడే ఓ జ్యుయలరీ పార్కు కూడా ఏర్పాటు చేస్తాం. ఈ పరిశ్రమకు అనుమతులు, భద్రత కూడా కల్పిస్తాం. స్వర్ణగిరి నుంచి ఎయిర్ పోర్టుకు హెలికాప్టర్ ద్వారా బంగారం తరలించే ప్రాజెక్టు చేపడతాం. ఆంధ్రప్రదేశ్ అంటే అన్నపూర్ణ మాత్రమే కాదు... ఆంధ్రప్రదేశ్ అంటే రత్నగర్భ. మన రాష్ట్రంలో పండని పంటలు లేవు... దొరకని ఖనిజాలు లేవు. మంగంపేట బెరైటీస్, కడప లైమ్ స్టోన్, యురేనియం, విశాఖ ఏజెన్సీలో బాక్సైట్ ఉంది. చీమకుర్తి గెలాక్సీ గ్రానైట్, కుప్పంలో గ్రీన్ గ్రానైట్, శ్రీకాకుళంలో బ్లూ గ్రానైట్. గూడూరు మైకా, నెల్లూరు సిలికా, ఉత్తరాంధ్ర తీరంలో బీచ్ శాండ్. అనంతపురం, కడపలో ఐరన్ ఓర్.... కేజీ బేసిన్ లో గ్యాస్, పెట్రోల్ లభ్యమవుతాయి. ఈ వనరులను సద్వినియోగం చేసుకునేలా వాల్యూ ఎడిషన్ పరిశ్రమలను ప్రోత్సహిస్తున్నాం. సిమెంటు, స్టీల్ పరిశ్రమలు ఏపీకి వస్తున్నాయి. ఈ గనులు, వచ్చే పరిశ్రమలతో ఇక్కడి యువతకు ఇక్కడే ఉపాధి కల్పిస్తాం. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కు ఏపీ ఓ మోడల్. గత పాలకులు అక్రమ సంపాదన కోసం పరిశ్రమల్ని బయటకు తరిమేశారు. కేవలం ఎన్డీఏ ప్రభుత్వ బ్రాండ్ తోనే పారిశ్రామిక వేత్తలు ఏపీకి క్యూ కడుతున్నారు. సీమలో ప్రతి జిల్లాను పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తున్నాం. స్పేస్, ఏరో స్పేస్, డిఫెన్స్, ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్, స్టీల్, సిమెంట్, క్లీన్ ఎనర్జీ రంగాల్లో భారీగా పెట్టుబడులు వస్తున్నాయి. కర్నూలు జిల్లాలో దేశంలో అతిపెద్ద డ్రోన్ సిటీ ఏర్పాటు చేస్తున్నాం. ఓర్వకల్లు పారిశ్రామిక నోడ్‌ను అభివృద్ధి చేస్తున్నాం. కర్నూలులో హైకోర్టు బెంచ్‌ను తీసుకువస్తాం. అనంతపురంలో నాడు కియా తెచ్చాం. నేడు 5th జనరేషన్ ఫైటర్ జెట్ల ప్రాజెక్టు తెచ్చాం. 2028 ఉత్పత్తి లక్ష్యంగా కడప జిల్లాలో జూలై 3న రాయలసీమ స్టీల్ ప్లాంట్ కు శంకుస్థాపన చేస్తున్నాం. కొప్పర్తి ఇండస్ట్రియల్ నోడ్ అభివృద్ధి చేస్తున్నాం. తిరుపతిలో రాయల్ ఎన్ ఫీల్డ్ పరిశ్రమ తీసుకువచ్చాం. నేను రాయలసీమ బిడ్డను. రాయలసీమను రతనాల సీమగా చేస్తాం. స్వర్ణగిరి గోల్డ్‌ఫీల్డ్ నుంచి కొత్త చరిత్ర మొదలైంది... ఇక స్వర్ణ మయమే. అంతా కలిసి స్వర్ణాంధ్ర విజన్ 2047 కలను నిజం చేసుకుందాం."అని సీఎం చంద్రబాబు చెప్పారు.

**సీమకు సాగునీరిచ్చాం :** "రాయలసీమకు నీరిచ్చి ముఖ చిత్రాన్ని మార్చింది కూడా మా ప్రభుత్వమే. కేవలం రెండేళ్లలో సీమలో సాగునీటి ప్రాజెక్టులకు ఏకంగా రూ. 12,484 కోట్లు ఖర్చు చేశాం. తెలుగుగంగ, గాలేరు నగరి, హంద్రీ నీవా, నూజ, రాజ, ఖజ జూచీూా, నా=-దీజ వంటి ప్రాజెక్టులను పూర్తి చేసి సీమ గతిని మార్చాం. రాయలసీమను పూర్వోదయ ప్రాజెక్టు కింద రూ. 40 వేల కోట్లతో హార్టికల్చర్ హబ్ గా చేసే ప్రణాళికలు రూపొందించాం. హంద్రీ నీవా కాలువల వెడల్పు పూర్తి చేసి రిజర్వాయర్లు, చెరువులు నింపాం. తిరుపతి, శ్రీశైలం, ఒంటిమిట్ట వంటి పుణ్యక్షేత్రాల పవిత్రతను కాపాడుతున్నాం. టెంపుల్ టూరిజంతో పాటు... గండికోట వంటి ప్రాంతాలను ప్రసిద్ధ పర్యాటక కేంద్రాలుగా చేస్తున్నాం. వెంటిలేటర్ పై ఉన్న రాష్ట్రానికి కేంద్ర సాయంతో ఆక్సిజన్ ఇచ్చి... వ్యవస్థలను గాడిన పెడుతున్నాం. ఏపీని అగ్రస్థానంలో నిలపాలన్న సంకల్పంతోనే కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తోంది. అన్నదాత సుఖీభవ కింద 46 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ. 7 వేల చొప్పున డబ్బులు వేశాం. ప్రతీ నెలా మొదటి తారీఖున పేదలకు, వృద్ధులకు పెన్షన్ అందిస్తున్నాం. వచ్చే నెలలోనే తల్లికి వందనం కింద పిల్లలందరికీ నిధులు జమ చేస్తాం. హామీ ఇవ్వక పోయినా 10,800 మంది ఉద్యోగులను సీపీఎస్ నుంచి పాత పెన్షన్ స్కీంకు తీసుకువచ్చాం. ఈ నిర్ణయం వల్ల ఒక్కొక్కరికీ గరిష్టంగా రూ. 3 కోట్ల వరకూ ప్రయోజనం కలుగుతుంది. ప్రభుత్వానికి భారమైనా... ఉద్యోగులకు మేలు చేయాలనే భావనతో ఈ నిర్ణయాలు తీసుకున్నాం."అని ముఖ్యమంత్రి వివరించారు.

**మన బంగారం... మన వ్యాపారులకే :** ఈ ప్రారంభోత్సవ కార్యక్రమం సందర్భంగా జొన్నగిరిలో ఉత్పత్తి చేసిన బంగారంతో చేసిన ఏపీ మ్యాప్ ను జియో మైసూర్ సర్వీసె-స్, డెక్కన్ గోల్డ్ మైన్స్ సంస్థలు రాష్ట్ర ప్రభుత్వానికి బహుకరించాయి. ఈ జ్ఞాపికను సీఎం చంద్రబాబు అందుకున్నారు. బంగారంతో తయారు చేసిన ఈ జ్ఞాపికను అమరావతిలో ఏర్పాటు చేయబోయే మ్యూజియంలో ప్రతిష్టిస్తామని సీఎం చంద్రబాబు వెల్లడించారు. జొన్నగిరి గోల్డ్ ఫీల్డ్స్ నుంచి ఉత్పత్తి అయిన బంగారాన్ని రాష్ట్రంలోని జ్యువలరీ కంపెనీలకు ముఖ్యమంత్రి చంద్రబాబు అందించారు. ఏపీలో ఉత్పత్తి అయిన బంగారం రాష్ట్రంలోని వ్యాపారులకే విక్రయిస్తామని జియో మైసూర్ సంస్థ ప్రకటించింది. స్థానిక ఆర్థిక వ్యవస్థకు ప్రయోజనం కలిగేలా ఇక్కడే విక్రయాలు చేస్తామని ఈ సంస్థ స్పష్టం చేసింది. జొన్నగిరి గోల్డ్ ఫీల్డ్ లో ఉత్పత్తి అయిన బంగారాన్ని వాసవీ జ్యూయలర్స్, సాయి సంతోష్ జ్యుయలర్స్, మధుమూర్తి జ్యుయలర్స్ , ఎమరాల్డ్ జ్యుయలర్స్ వంటి సంస్థలకు సీఎం అందించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు కొల్లు రవీంద్ర, నిమ్మల రామానాయుడు, టీజీ భరత్, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# కార్మికుల పక్షాన ప్రభుత్వం



**రాజమహేంద్రవరం(జర్నలిస్ట్ ఫైల్) :** తూర్పు గోదావరి జిల్లా కడియం ఆంధ్రా పేపర్ మిల్లు కార్మికులు వేతనాల పెంపు కోసం గత 55 రోజులుగా చేస్తున్న ఆందోళనకు రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ బహిరంగ మద్దతు ప్రకటించారు. బుధవారం కడియం యూనిట్ ఎదుట ఏర్పాటు చేసిన ఆందోళన శిబిరాన్ని సందర్శించిన ఆయన కార్మికులతో కలిసి ధర్నాలో బైఠాయించి సంఘీభావం తెలిపారు. 70 మంది కార్మికులను తిరిగి విధుల్లోకి తీసుకోకపోతే తాను కూడా కార్మికులతో కలిసి ప్రత్యక్ష సమ్మెలో పాల్గొంటానని యాజమాన్యానికి హెచ్చరించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వేతనాల పెంపు కోరినందుకు 59 మంది కాంట్రాక్ట్, 11 మంది రెగ్యులర్ ఉద్యోగులను కలిపి మొత్తం 70 మందిని విధుల నుంచి తొలగించడం అన్యాయమని విమర్శించారు. కార్మికుల పక్షాన ప్రభుత్వం నిలబడుతుందని, విధుల్లోకి తీసుకునే విషయంలో ఒక్కరిని కూడా తగ్గించినా అంగీకరించబోమని స్పష్టం చేశారు. పరిశ్రమ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న కార్మికుల సంక్షేమాన్ని యాజమాన్యం విస్మరించరాదని, వేతనాలు లేక కుటుంబాలు ఇబ్బందులు పడటం బాధాకరమన్నారు.



పేపర్ మిల్లు వ్యర్థాల కారణంగా గోదావరి కాలుష్యానికి గురవుతోందన్న ఆరోపణలను ప్రస్తావించిన మంత్రి, కార్మికులపై కక్షసాధింపు చర్యలు సహించబోమని హెచ్చరించారు. ఇప్పటికే జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, యాజమాన్యంతో మాట్లాడినట్లు వెల్లడించిన ఆయన, పరిశ్రమలు కొనసాగడం ఎంత ముఖ్యమో కార్మికుల సంక్షేమం కూడా అంతే ముఖ్యమని అన్నారు. యాజమాన్యం వెంటనే కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, లేనిపక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు.

# మత్స్యకారులకు ప్రజాప్రభుత్వం అండ

(మొదటి పేజీ తరువాయి)

**వల విసిరి చేపల వేట :** పులిగడ్డలోని మత్స్యకార కుటుంబాలతో కలిసి వేణిపాయలో మంత్రి నారా లోకేష్ స్వయంగా పడవలో ప్రయాణించారు. మత్స్యకారుల జీవన స్థితిగతులను మంత్రి ప్రత్యక్షంగా పరిశీలించారు. బోట్ల తయారీ, వినియోగం, చేపట వేట, అమ్మకం, ఆదాయం, కుటుంబ స్థితిగతులు, సమస్యలు అడిగి తెలుసుకున్నారు. చేపల వేట నిషేధ సమయంలో ప్రజాప్రభుత్వం అందిస్తున్న మత్స్యకార భరోసాపైనా మంత్రి ఆరా తీశారు.

**పడవ కొనుగోలుకు రూ.2.50 లక్షలు :** చిన్న పడవల కొనుగోలుకు ఒక్కో పడవకు రూ. 2.50 లక్షలు, పెద్ద పడవకు రూ. 7.50 లక్షల వరకు వ్యయం అవుతుందని మత్స్యకారులు మంత్రికి వివరించారు. ఇక్కడ పెద్ద బోట్లు నడవవని, చిన్న బోట్లను మాత్రమే వినియోగిస్తామని తెలిపారు. నెల్లూరులో బోట్లు తయారీ ఉందని వివరించారు. ఉదయం 2 నుంచి 3 గంటల సమయంలో చేపల వేటకు బయలుదేరి 9 గంటలకు తిరిగివస్తామని తెలిపారు. వలల్లో 15 రకాలు ఉంటాయని, వలలో పడిన చేపలను స్థానిక కంపెనీలకు విక్రయిస్తామన్నారు. కుటుంబానికి నెలకు రూ. 20వేల వరకు సంపాదన ఉంటుందని, గ్రామంలో 300 మంది వరకు మత్స్యకారులు ఉన్నారని చెప్పారు. తమ గ్రామంలో ప్రస్తుతం రిజిస్టరైన చిన్న బోట్లు 60,, పెద్ద బోట్లు 15 వరకు ఉన్నాయని వివరించారు. స్థానిక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో తమ పిల్లలు చదువుతున్నారని మత్స్యకారులు తెలిపారు. అనంతరం మంత్రి లోకేష్ స్వయంగా వలవేసి చేపలను పట్టారు.

**ఆయిల్ సబ్సిడీ పెంచాలి :** తాము వినియోగించే బోట్లకు గత కొన్నేళ్లుగా లీటర్ డీజిల్ పై రూ. 9 సబ్సిడీని ప్రభుత్వం అందిస్తోందని, దీనిని రూ. 25 నుంచి రూ. 30 వరకు పెంచాలని మత్స్యకారులు విజ్ఞప్తి చేశారు. వలలు, బోట్లు, ఇంజన్ కొనుగోలుపై సబ్సిడీ ఇవ్వాలని కోరారు. వరదల సమయంలో ఫిషింగ్ ల్యాండింగ్ సెంటర్ ఏర్పాటుతో పాటు వలల కోసం షెల్టర్స్, రాత్రి సమయంలో ఇబ్బందులు తలెత్తకుండా ఫ్లడ్ లైట్లను ఏర్పాటుచేయాలని కోరారు. మత్స్యకార కుటుంబాలకు పక్కా గృహాలు నిర్మించి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. యువగళం పాదయాత్ర జువ్వలదిన్నెకు చేరుకున్నప్పుడు మత్స్యకారుల ఐకమత్యం, చూపించిన ప్రేమాభిమానాలు మరువలేనివన్నారు. మత్స్యకారుల ఆదాయం పెంపునకు కృషి చేస్తామని, ప్రజాప్రభుత్వంలో అన్ని విధాలా అండగా ఉంటుందని లోకేష్ భరోసా ఇచ్చారు.



# మార్పు కోసం... విద్యనే ఆయుధంగా ఎంచుకున్నా!

(మొదటి పేజీ తరువాయి)

అవనిగడ్డ నియోజకవర్గం మోపిదేవి మండలం కొక్కిలిగడ్డలో పి4 పథకంలో భాగంగా దాతల సహకారంతో రూ. 1.4కోట్లతో నూతనంగా నిర్మించిన జెడ్పీ హైస్కూలు నూతన భవనాలను మంత్రి లోకేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా లోకేష్ కొక్కిలిగడ్డ హైస్కూలు ఉపాధ్యాయులతో మాట్లాడుతూ... గత రెండేళ్లలో విద్యావ్యవస్థలో సంస్కరణలన్నీ పూర్తి చేశాం, ఇక ఉపాధ్యాయులంతా పూర్తిగా ఫలితాలపైనే శ్రద్ధ వహించాలని సూచించారు. నేను విద్యామంత్రిగా బాధ్యతలు చేపట్టాక పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపర్చాం. రాష్ట్రవ్యాప్తంగా హార్డ్ వేర్ (ఇన్ ఫ్రా) మెరుగైంది, సాఫ్ట్ వేర్ (లెర్నింగ్ అవుట్ కమ్స్) మెరుగుపర్చాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉంది. కొక్కిలిగడ్డ హైస్కూలులో లైబ్రరీ, కంప్యూటర్ ల్యాబ్ తప్ప అన్ని సౌకర్యాలు కల్పించాం. అభ్యసనా ఫలితాల మెరుగుదలపై ఉపాధ్యాయులు శ్రద్ధ వహించాలి. ఫార్మేటివ్, సమ్మేటివ్ టెస్ట్ ఫలితాల ఆధారంగా విద్యార్థుల సామర్థ్యాన్ని మెరుగుపర్చాలి. వెనుకబడిన విద్యార్థుల పనితీరును మెరుగుపర్చేందుకు బ్రిడ్జి కోర్సు మెటీరియల్ ను అందజేస్తాం. వివిధ తరగతుల్లో వెనుకబడిన పిల్లలు ఏ సబ్జెక్టుల్లో బలహీనంగా ఉన్నారో తెలుసుకొని, అటువంటి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టండి. నూరుశాతం ఫలితాలే లక్ష్యంగా ఉపాధ్యాయులు పనిచేయాలన్నారు.

**తొలిసారిగా ప్రభుత్వ స్కూళ్ల ఫలితాలతో యాడ్స్ :** గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈ సంవత్సరం ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థుల చిత్రాలతో పత్రికల్లో యాడ్స్ ఇచ్చామని మంత్రి లోకేష్ చెప్పారు. గత విద్యా సంవత్సరంలో మంచి ఫలితాలు వచ్చాయి. ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న సమస్యలన్నింటినీ పరిష్కరిస్తూ వస్తున్నాం. టీచర్లు ఇక పూర్తిస్థాయిలో బోధనపైనే శ్రద్ధ వహించాలి. ఉపాధ్యాయులు తమ రోజువారీ విధినిర్వహణలో ఏదైనా సమస్య తలెత్తితే మీరు ఎంఇఓ, డిఇఓలకు వద్దకు వెళ్లాల్సిన అవసరం లేదు, లీప్ యాప్ ద్వారా నేరుగా నాకు చెప్పొచ్చు. వచ్చేనెల 16,17,18 తేదీల్లో రాష్ట్రవ్యాప్తంగా పేరెంట్ - టీచర్ మీటింగ్ సమావేశాలను నిర్వహించాలని భావిస్తున్నాం. ఉపాధ్యాయులంతా చొరవ తీసుకొని తల్లిదండ్రులను చైతన్యపర్చి లీప్ యాప్ డౌన్ లోడ్ చేయించండి. విద్యావ్యవస్థలో నేను అనుకున్నది సాధించాలంటే ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, అధికారుల సహకారం అవసరం. అందరి సమిష్టికృషితోనే అత్యుత్తమ ఫలితాలు రాబట్టగలుగుతాం. అందరం టీమ్ వర్క్ గా పనిచేసి ఏపీ మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్ సాధిద్దాం.



**వందరోజుల ప్రణాళికలతో మంచి ఫలితాలు :** ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ... ప్రభుత్వం అమలుచేసిన వందరోజుల కార్యాచరణ ప్రణాళిక, జిఎఫ్ఎల్ఎన్ ద్వారా మంచి ఫలితాలు వస్తున్నాయి. ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తమ ఫలితాల్లో యాడ్స్ ఇవ్వడం ప్రోత్సాహకరంగా ఉందన్నారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ స్పందిస్తూ దీర్ఘకాలంలో 100 డేస్ యాక్షన్ ప్లాన్ అవసరం లేనివిధంగా విద్యార్థులను తీర్చిదిద్దాలని కోరారు. పదోతరగతిలో బాలికలు ఫెయిలైతే వారు సామాజిక సమస్యలను ఎదుర్కోవాల్సి ఉంటుంది, ఈ అంశాన్ని కూడా ఉపాధ్యాయులు గుర్తుంచుకోవాలన్నారు. గత ఏడాది మెగా డిఎస్సీ ద్వారా ఎంపికైన స్కూల్ అసిస్టెంట్ మనీష మాట్లాడుతూ... కేవలం 155 రోజుల్లో డిఎస్సీని పారదర్శకంగా పూర్తిచేసి, నాలాంటి వేలాదిమంది టీచర్ల కల నెరవేర్చారంటూ మంత్రి లోకేష్ కు కృతజ్ఞతలు తెలిపారు. హిందీ టీచర్ అనిత మాట్లాడుతూ... కొక్కిలిగడ్డ హైస్కూలులో ప్లేగ్రౌండ్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. విద్యార్థులకు ప్రభుత్వం ఇచ్చిన వర్క్ బుక్స్ ఫలితాలను మెరుగుపర్చేందుకు ఉపయోగపడుతున్నాయని చెప్పారు. మరో టీచర్ షర్మిల మాట్లాడుతూ... కొక్కిలిగడ్డ స్కూలులో సౌకర్యాల మెరుగుతో ఈ ఏడాది కొత్తగా 39మంది విద్యార్థులు చేరారని, వారంతా ప్రైవేటు కాన్వెంట్ల నుంచే వచ్చారని చెప్పారు. ఇందుకు కృషిచేసిన టీచర్లను మంత్రి లోకేష్ అభినందించారు. తమ స్కూలులో పాల్ ల్యాబ్ ఒక్కటి ఏర్పాటుచేస్తే మరింత మెరుగైన ఫలితాలు సాధిస్తామని టీచర్ షర్మిల తెలుపగా, త్వరలోనే ఆ సౌకర్యాన్ని కూడా కల్పిస్తామని మంత్రి భరోసా ఇచ్చారు. త్వరలో క్లిక్కర్ టెక్నాలజీ కూడా అందుబాటులోకి తెస్తున్నామని చెప్పారు.

**మీరు చదవకపోతే నాకు మైనస్ మార్కులు! :** విద్యార్థులు బాగా చదివి మంచి ఫలితాలు సాధిస్తే ముఖ్యమంత్రిగారు నాకు మంచి మార్కులు వేస్తారు, మీరు సరిగా చదవకపోతే ఆయన నాకు మైనస్ మార్కులు వేస్తారు, నా భవిష్యత్తు మీపై ఆధారపడి ఉందని మంత్రి లోకేష్ చమత్కరించారు. మోపిదేవి మండలం కొక్కిలిగడ్డలో పి4 పథకంలో భాగంగా దాతల సహకారంతో రూ. 1.4కోట్లతో నూతనంగా నిర్మించిన జడ్ పి హైస్కూలు నూతన భవనాలను మంత్రి లోకేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా 9,10 తరగతుల విద్యార్థులతో మంత్రి లోకేష్ మాట్లాడుతూ... మీ సౌకర్యం, మీ భవిష్యత్తు కోసం దాతలు అద్భుతంగా కొత్త భవనాలను నిర్మించారు. విద్యార్థులంతా కష్టపడి చదివి పాస్ పర్సంటేజిని పెంచాలి. ఇప్పటికే విద్యార్థులకు యూనిఫాం, పుస్తకాలు ఇచ్చాం, త్వరలోనే సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యా కిట్స్, బూట్లు అందజేస్తాం. విద్యార్థులు శ్రద్ధగా చదివి మంచిమార్కులతో మెరుగైన ఫలితాలు సాధించాలి. విద్యార్థుల పనితీరును ఎప్పటికప్పుడు తెలుసుకునేందుకు లీప్ యాప్ ను రూపొందించాం. ఆయా సబ్జెక్టులకు సంబంధించి కంటెంట్ వీడియోలను తయారుచేశాం. లీప్ యాప్ ను విద్యార్థుల తల్లిదండ్రులు ఫోన్లలో డౌన్ లోడ్ చేసుకొని, తమబిడ్డల అభ్యసన సామర్థ్యాలను ఎప్పటికప్పుడు తెలుసుకోవాలి. వెనుకబడిన సబ్జెక్టులలో వారిని ఇంటివద్ద చదివించాలి. తల్లిదండ్రుల తర్వాత అత్యంత గౌరవనీయమైన వ్యక్తులు ఉపాధ్యాయులు, నా గురువుల వల్లే ప్రస్తుతం నేను ఈ స్థాయికి చేరుకున్నాను. విద్యార్థులు ఉపాధ్యాయులను గౌరవిస్తూ ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని మంత్రి లోకేష్ ఆకాంక్షించారు. మంత్రి లోకేష్ వెంట రాష్ట్ర కార్మిక మంత్రి వాసంశెట్టి సుభాష్, ఎంపి బాలశౌరి, ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తదితరులు ఉన్నారు.

## రూ.1000 కోట్లతో ఆదరణ 3.0



(మొదటి పేజీ తరువాయి)

బీసీ యువత ఉన్నత ఉద్యోగాలు సాధించాలనే లక్ష్యంతో సివిల్ సర్వీసెస్, డీఎస్సీ, గ్రూప్-1, గ్రూప్-2 వంటి పోటీ పరీక్షలకు ఉచిత కోచింగ్ అందిస్తున్నామని మంత్రి తెలిపారు. విశాఖపట్నం, అనంతపురం, తిరుపతిలో ప్రత్యేక బీసీ స్టడీ సర్కిళ్లను ఏర్పాటు చేసి ఉచిత శిక్షణ, వసతి, భోజన సదుపాయాలు కల్పించనున్నట్లు వెల్లడించారు. గత ఏడాది నిర్వహించిన డీఎస్సీ కోచింగ్ ద్వారా 280 మంది ఉపాధ్యాయ ఉద్యోగాలు సాధించారని, సివిల్ సర్వీసెస్ శిక్షణ పొందిన పలువురు అభ్యర్థులు వివిధ ప్రభుత్వ ఉద్యోగాలు పొందినట్లు చెప్పారు.

ఆదరణ 3.0 పథకాన్ని రూ.1000 కోట్లతో అమలు చేసి బీసీలకు ఆధునిక పనిముట్లు అందజేసి స్వయం ఉపాధి అవకాశాలు పెంచనున్నట్లు మంత్రి పేర్కొన్నారు. మత్స్యకారులు, నేతన్నలు, నాయీ బ్రాహ్మణులు, వడ్డెరలు, స్వర్ణకారులు తదితర బీసీ వర్గాలకు ప్రత్యేక పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్ల అమలుకు చర్యలు తీసుకుంటున్నామని, అన్ని జిల్లా కేంద్రాల్లో బీసీ భవనాలు నిర్మించనున్నట్లు వెల్లడించారు.

గత ప్రభుత్వంలో జరిగిన అక్రమాలు, అవకతవకలకు బాధ్యులైన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని మంత్రి సవిత హెచ్చరించారు. కులాలు, ప్రాంతాల మధ్య విభేదాలు సృష్టించే ప్రయత్నాలను ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు. బీసీలకు రాజకీయ ప్రాధాన్యం, సామాజిక న్యాయం, ఆర్థిక సాధికారత కల్పించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, రాష్ట్ర అభివృద్ధిలో బీసీలు కీలక భాగస్వాములుగా ఎదిగేలా చర్యలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

## ఒంటేరు శీనన్న కృషితో...
## ఓపీఎస్ అమలు,రిటైర్మెంట్ వయస్సు పెంపు



- 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు ఓపీఎస్, గురుకుల ఉద్యోగులకు 62 ఏళ్ల పదవీ విరమణపై హర్షం

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** రాష్ట్ర మంత్రివర్గం తాజాగా తీసుకున్న కీలక నిర్ణయాలపై మోడల్ స్కూల్స్ ప్రోగ్రెసివ్ టీచర్స్ అసోసియేషన్ హర్షం వ్యక్తం చేసింది. 2003 డీఎస్సీ నోటిఫికేషన్ ద్వారా నియమితులైన ఉపాధ్యాయుల కు పాత పెన్షన్ విధానం (ఓపీఎస్) అమలు చేయడంతో పాటు వివిధ సొసైటీలు, గురుకులాల్లో పనిచేస్తున్న ఉద్యోగులు, ఉపాధ్యాయుల పదవీ విరమణ వయస్సును 60 నుంచి 62 సంవత్సరాలకు పెంచేందుకు మంత్రివర్గం ఆమోదం తెలపడం అభినందనీయమని సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షుడు ఒంటేరు శ్రీనివాసులు రెడ్డి, రాష్ట్ర అధ్యక్షుడు కోమటిరెడ్డి శివశంకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మహమ్మద్ షఫీ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఉద్యోగ, ఉపాధ్యాయుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వేలాది కుటుంబాలకు భరోసా కల్పిస్తుందని వారు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌తో పాటు ఈ అంశంపై కృషి చేసిన మంత్రుల బృంద సభ్యులు వై. సత్యకుమార్ యాదవ్, పయ్యావుల కేశవ్, నాదెండ్ల మనోహర్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం చూపుతున్న సానుకూల వైఖరి ప్రశంసనీయమని పేర్కొన్నారు.

అయితే, ఏపీ మోడల్ స్కూల్స్‌లో పనిచేస్తున్న రెగ్యులర్ ఉపాధ్యాయులకు కూడా జీవో నెం.23 ప్రకారం ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా 62 సంవత్సరాల పదవీ విరమణ వయస్సు వర్తింపజేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ అంశంపై కూడా సానుకూల నిర్ణయం తీసుకుని మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల దీర్ఘకాలిక సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

## ఉద్యోగుల దశాబ్దాల కల నెరవేర్చిన కూటమి ప్రభుత్వం

- మాజీ ఎమ్మెల్సీ ఏఎస్ రామకృష్ణ



**మంగళగిరి (జర్నలిస్ట్ ఫైల్) :** రాష్ట్ర కేబినెట్ సమావేశంలో ఉద్యోగులు, ఉపాధ్యాయుల సంక్షేమానికి సంబంధించిన పలు చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకోవడం ద్వారా కూటమి ప్రభుత్వం దశాబ్దాలుగా ఉన్న సమస్యలకు పరిష్కారం చూపిందని మాజీ ఎమ్మెల్సీ ఏఎస్ రామకృష్ణ పేర్కొన్నారు. ఎన్టీఆర్ భవన్‌లో బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం (ఓపీఎస్) వర్తింపజేయడం ఉద్యోగుల పట్ల ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనమన్నారు. అప్పటి ప్రభుత్వాల ఆలస్యం కారణంగా సీపీఎస్ పరిధిలోకి వెళ్లిన ఉపాధ్యాయులకు ఇప్పుడు న్యాయం జరిగిందని తెలిపారు.

ఉద్యోగుల సంక్షేమం విషయంలో గత ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమయ్యాయని విమర్శించిన రామకృష్ణ, కూటమి ప్రభుత్వం మాత్రం ఉద్యోగుల సమస్యలను పరిష్కరించే దిశగా ముందుకు సాగుతోందన్నారు. సీపీఎస్ ఉద్యోగుల కుటుంబాలకు భరోసా కల్పించే చర్యలు, పెండింగ్ బకాయిల చెల్లింపులు, సమయానికి జీతాల చెల్లింపు వంటి అంశాలను ఆయన ప్రస్తావించారు. ఉద్యోగులు, ఉపాధ్యాయుల పట్ల నిజమైన చిత్తశుద్ధి కూటమి ప్రభుత్వానికే ఉందని పేర్కొన్నారు.

రాష్ట్రంలోని వివిధ సొసైటీలు, కార్పొరేషన్లలో పనిచేస్తున్న సుమారు 15 వేల మంది ఉద్యోగుల పదవీ విరమణ వయస్సును 60 నుంచి 62 సంవత్సరాలకు పెంచడం మరో కీలక నిర్ణయమని ఆయన అన్నారు. ఈ నిర్ణయాన్ని 2022 జనవరి 1 నుంచి అమలు చేయడం ద్వారా ఇప్పటికే పదవీ విరమణ చేసిన పలువురికి కూడా ప్రయోజనం చేకూరనుందని చెప్పారు. అలాగే విద్యాశాఖతో పాటు ఇతర శాఖల్లో పనిచేస్తున్న వేలాది మంది కాంట్రాక్ట్ ఉద్యోగుల క్రమబద్ధీకరణ ప్రక్రియను ప్రభుత్వం వేగవంతం చేస్తోందని వెల్లడించారు.

మెగా డీఎస్సీ నిర్వహణ, ఉపాధ్యాయుల నియామకాల విషయంలో కూడా ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకుందని రామకృష్ణ పేర్కొన్నారు. ఉద్యోగుల శ్రేయస్సు కోసం తీసుకున్న మూడు ప్రధాన నిర్ణయాలు-2003 డీఎస్సీ ఉపాధ్యాయులు, కానిస్టేబుళ్లకు ఓపీఎస్ వర్తింపు, ఉద్యోగుల పదవీ విరమణ వయస్సు పెంపు, కాంట్రాక్ట్ ఉద్యోగుల క్రమబద్ధీకరణ-ఉద్యోగ లోకానికి ఎంతో మేలు చేస్తాయని అన్నారు. ఈ నిర్ణయాలపై రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగులు, ఉపాధ్యాయుల్లో ఆనందం వ్యక్తమవుతోందని తెలిపారు.

# గొడ్డలిపార్టీ ఫేక్ ప్రచారాన్ని సమర్థవంతంగా తిప్పికొట్టాలి

- మన ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి-సంక్షేమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- సర్ ప్రక్రియ కారణంగా ఇంటింటికీ ప్రచారం కార్యక్రమం జులై 10కి వాయిదా
- కూటమి బంధం దీర్ఘకాలం కొనసాగుతుంది
- అవనిగడ్డ కార్యకర్తల సమావేశంలో టిడిపి నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్

**మోపిదేవి (అవనిగడ్డ) (జర్నలిస్ట్ ఫైల్) :** గొడ్డలి పార్టీ నేతలు, గత ప్రభుత్వంలో బూతు మంత్రులు కృష్ణా జిల్లా పరువు ఎలా తీశారో, ప్రస్తుతం విషప్రచారాలు ఎలా చేస్తున్నారో ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత కేడర్‌పై ఉందని తెలుగుదేశం పార్టీ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ కార్యకర్తలకు విజ్ఞప్తిచేశారు. మోపిదేవిలో నిర్వహించిన టీడీపీ కార్యకర్తల సమావేశంలో లోకేష్ మాట్లాడుతూ... మహనీయులు జన్మించిన ఈ జిల్లాలో గత ప్రభుత్వంలో బూతుల మంత్రి ఉండేవారు, ఒకడు కార్యకర్తలను ఇబ్బంది పెట్టేవాడు. మరొకడు భువనేశ్వరమ్మను అవమానించేవాడు. నేను ఆనాడే చెప్పా, వారి పేర్లు ఎర్రబుక్కులో రాస్తున్నా అని. వారి విషయంలో ఎవరికీ ఎటువంటి అనుమానాలు అవసరం లేదు, రెడ్ బుక్ తన పని తాను చేస్తుంది. తెలుగుదేశం పార్టీ కంచుకోట ఉమ్మడి కృష్ణాజిల్లా, ఎన్టీఆర్ జన్మించిన నేల ఇది, తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి అవనిగడ్డలో ఆరుసార్లు టిడిపి, ఒకసారి కూటమి విజయం సాధించాయి. తెలుగుదేశం కార్యకర్తల రెక్కల కష్టంతోనే ఇది సాధ్యమైంది.

**పార్టీకోసం అహర్నిశలు కష్టపడి పనిచేయాలి :** కడపలో గతఏడాది మహానాడులో ఐడియాలజీలో మార్పుకోసం ఆరుశాసనాలు తీసుకున్నాం. అందులో తొలి శాసనం కార్యకర్తే అధినేత. మొన్న ఆవిర్భావ దినోత్సవం రోజున జాతీయ అధ్యక్షుడి పక్కన టిడిపి సాధారణ కార్యకర్తలు కూర్చున్నారు. మార్పు మనవద్ద నుంచే మొదలు కావాలి. మనం ఎవరం శాశ్వతం కాదు, తెలుగుదేశం పార్టీ శాశ్వతం. వ్యవస్థను బలోపేతం చేసేందుకు అందరం అహర్నిశలు కష్టపడాలి. తోటచంద్రయ్యను గత ప్రభుత్వంలో ప్రత్యర్థులు వారి నాయకుడికి జైకొట్టమని మెడపై కత్తిపెడితే జై తెలుగుదేశం, జై చంద్రబాబు అని ప్రాణాలు వదిలారు. గొడ్డలిపార్టీ అడ్డంకులు సృష్టించినా చట్టాన్ని సవరించాం. తోట చంద్రయ్య కుమారుడికి శాశ్వత ఉద్యోగం ఇచ్చాం. ఒక అంజిరెడ్డి తాత, మంజుల గారు, విజయవాడలో చెన్నుపాటి గాంధీ, అనేక ప్రత్యర్థులతో అనేక అవమానాలు, వేధింపులు ఎదుర్కొన్నారు, అయినా ఎదురొడ్డి నిలబడ్డారు. గత అరాచక పాలనలో చంద్రబాబును సైతం జైలుకు పంపారు, నాపై హత్యాయత్నం, ఎస్సీ, ఎస్టీ ఎట్రాసిటీతో సహా 23 కేసులు పెట్టారు. తగ్గకుండా అంతా కలిసి పోరాడాం. అధికారంలోకి వచ్చాం. ప్రతిపక్షంలో ఉన్నపుడు పోరాడతాం, యుద్ధం చేస్తాం. అధికారంలోకి వచ్చాక రిలాక్స్ అయిపోతాం. కష్టకాలాన్ని మర్చిపోకూడదు. చిన్నపాటి పొరపాటు జరిగినా అలిగి ఇంట్లో పడుకుంటున్నారు. ఇది కోవిద్ కన్నా ప్రమాదకరమైన జబ్బు. దానివల్ల నష్టపోయేది తెలుగుదేశం పార్టీ, ఆంధ్రరాష్ట్ర ప్రజలు.

**రెండేళ్లలో ఎంతో సంక్షేమం చేశాం :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయింది. భారతదేశంలో ఎక్కడా లేనివిధంగా 4వేల పెన్షన్ అందిస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్, వెస్ట్ బెంగాల్లో కేవలం వెయ్యి మాత్రమే ఇస్తున్నారు. జులై మూడోవారంలో తల్లికి వందనం రెండోవిడత నగదు జమచేయబోతున్నాం. స్త్రీశక్తి కింద మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాం, దీపం పథకం కింద ప్రతిఏటా 3 సిలిండర్లు అందజేస్తున్నాం. అన్నదాత సుఖీభవ, అన్నక్యాంటీన్, మత్స్యకారుల సేవలో, ఆటోడ్రైవర్ల సేవలో, చేనేతలకు ఉచిత విద్యుత్ వంటి పథకాలు అందించాం. మెగా డిఎస్సీ ద్వారా పారదర్శకంగా 16వేల టీచర్ పోస్టులు భర్తీచేశాం. 10వేల ఉద్యోగాలతో జాబ్ క్యాలెండర్ విడుదల చేశాం. గొడ్డలిపార్టీ అయిదేళ్ల పాలనలో కనీసం రోడ్లపై గుంతలు పూడ్చలేదు. ఆ గోతులు పూడ్చేందుకే 2వేల కోట్లు ఖర్చయింది. కూటమి ప్రభుత్వంలో సంక్షేమం, అభివృద్ధిని జోడెడ్ల బండిలా ముందుకు తీసుకెళ్తున్నాం. యువతకు ఉద్యోగాలు కల్పించేందుకు పెట్టుబడులు, పరిశ్రమలు తెస్తున్నాం.

**కార్యకర్తే అధినేత నినాదానికి కట్టుబడి ఉన్నాం:** కార్యకర్తే అధినేత అనే నినాదానికి కట్టుబడి దేశంలో ఏ పార్టీ చేయని విధంగా కార్యకర్తల సంక్షేమం అమలు చేస్తున్నాం. చనిపోయిన కార్యకర్తలకు 5లక్షల సాయం అందిస్తున్నాం. తప్పుడు కేసులన్నీ తీసివేసే బాధ్యత నేను తీసుకున్నాను. కార్యకర్తల సంక్షేమం కోసం 160కోట్లు ఖర్చుపెట్టిన ఏకైక పార్టీ తెలుగుదేశం. కార్యకర్తలు సొంతకాళ్లపై నిలబడాలన్నదే మా ధ్యేయం. మిమ్మల్ని నిలబట్టే బాధ్యత తెలుగుదేశం పార్టీది. క్లస్టర్ ఇన్ చార్జి, యూనిట్ ఇన్ చార్జిల శిక్షణా తరగతుల సందర్భంగా వైద్య పరీక్షలు నిర్వహిస్తే, 75శాతం మందికి సుగర్, హైపర్ టెన్షన్ ఉన్నాయి. క్లస్టర్, యూనిట్, బూత్ నాయకులందరికీ పరీక్షలు చేయమని సిఎం చెప్పారు, ఆ కార్యక్రమం కూడా చేపడతాం. మీ ఆరోగ్యాన్ని మెరుగుపర్చే బాధ్యత తీసుకుంటాం. యోగాంధ్రలో చంద్రబాబు గారు ఎంతో చురుగ్గా పాల్గొన్నారు. ఆయన స్పీడ్ అందుకోవడం కష్టం. ఆయన ప్రతిరోజూ యోగా చేస్తారు. తెలుగుదేశం పార్టీ కుటుంబం లాంటిది, చిన్నచిన్న సమస్యలు ఉంటాయి, కూర్చుని మాట్లాడుకుందాం. పార్టీలో సంస్కరణల కోసం నేను ఎంతో పోరాడాను. సమస్య ఎదురైతే పరిష్కారమయ్యేవరకు వందసార్లు పోరాడదాం. కష్టపడిన కార్యకర్తలను గుర్తించేందుకు ఇప్పుడు మైటిడిపి యాప్ తెచ్చాం. మీరు చేస్తున్న కష్టం ఈ యాప్ ద్వారా తెలియజేయండి, యాక్టివ్ గా ఉండండి. గ్రామస్థాయి నాయకుడ్ని పొలిట్ బ్యూరోలో కూర్చోబెట్టేవరకూ పోరాడాను. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈసారి క్లస్టర్ ఇన్ చార్జి, మండల పార్టీ అధ్యక్షుడు పొలిట్ బ్యూరో సభ్యులు అయ్యారు. గ్రామస్థాయి నుంచి మార్పురావాలన్నది నా లక్ష్యం. పార్టీ మనది, దీనిని కాపాడుకోవడం మన బాధ్యత. కలసికట్టుగా ముందుకు తీసుకెళ్లాలి.

**తప్పుడు ప్రచారాన్ని సమర్థవంతంగా తిప్పికొట్టండి:** సంక్షేమం చేపట్టినా ప్రజలకు దూరం కావడం వల్ల దేశంలో అనేక పార్టీలు ఇటీవల ఎన్నికల్లో ఓడిపోయాయి. సిద్ధాంతాలు మరిస్తే మనుగడ ఉండదు. గొడ్డలిపార్టీ సిద్ధాంతం విధ్వంసం, బూతులు, మహిళలను అవమానించడం, బలహీనులను చంపడం, దాడులు చేయడం, గొడ్డలిపార్టీకి ఎదురొడ్డి నిలబడే పార్టీ తెలుగుదేశం. వైసిపి అబద్ధాన్ని కూడా నిజమని నమ్మించే ఫేక్ పార్టీ. డిఎస్సీ అత్యంత పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహిస్తే తప్పుడు ప్రచారం చేశారు. గతంలో డిఎస్సీ ప్రమోషన్లలో కూడా ఇదే తరహా తప్పుడు ప్రచారంచేశారు. వాళ్లు అబద్ధం చెప్పినట్లుగా మనం నిజం కూడా చెప్పలేకపోతున్నాం. అందరూ కలసికట్టుగా గొడ్డలి పార్టీ తప్పుడు ప్రచారాన్ని గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయిలో సమర్థవంతంగా తిప్పికొట్టండి. ప్రతివిషయం పార్టీ చెప్పదు, మీ అంతట మీరే స్పందించాలి. ఏదైనా సమస్య నాదృష్టికి తీసుకొస్తే వింటా, సీరియస్ గా తీసుకుంటా, తప్పును సరిదిద్దుకొని ముందుకెళ్తా. పార్టీ తీసుకునే నిర్ణయానికి అందరూ కట్టుబడి ఉండండి. పొరుగు జిల్లాలో గొడ్డలిపార్టీకి చెందిన మాజీమంత్రి కొడుకుని కల్తీమద్యం కేసులో ఈడి అరెస్టు చేసింది. గొడ్డలి పార్టీ ఐదేళ్ల పాలనలో జే బ్రాండ్స్ కారణంగా లివర్ సిరోసిస్ 200 శాతం పెరిగింది, ఈ విషయాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లండి.

**జులై 10నుంచి ఇంటింటికీ ప్రచారం :** ఇంటింటికీ ప్రచార కార్యక్రమాన్ని జులై 10వతేదీనుంచి ప్రారంభిస్తాం. సర్ ప్రక్రియ కొనసాగుతున్నందున ఈ కార్యక్రమాన్ని వాయిదా వేశాం. సర్ ప్రక్రియపై అలసత్వం వద్దు, ప్రతిఓటు విలువైనది. అవనిగడ్డలో కమిటీలు పెండింగ్ లో ఉన్నాయి, యుద్ధప్రాతిపదికన పూర్తిచేయండి. కొన్ని విషయాల్లో అధికారులు దురుసుగా ప్రవర్తిస్తున్నట్లు నాదృష్టికి వచ్చింది, 24గంటల్లో సరిచేయాలని ఆదేశించాం. దొంగ కేసులను సహించబోను. మంత్రి, జోనల్ కోఆర్డినేటర్ తో మాట్లాడాను. కార్యకర్తలను కాపాడుకోవాల్సిన బాధ్యత

# అరుదైన వ్యాధిగ్రస్తులకు భరోసా

(మొదటి పేజీ తరువాయి)

రిఫరల్ సెంటర్లను ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు మంత్రి తెలిపారు. విజయవాడ ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం భావిస్తోందన్నారు. అరుదైన వ్యాధుల చికిత్సకు అవసరమైన ఔషధాల ఉత్పత్తి, సరఫరా, ధరల నియంత్రణ వంటి అంశాలపై చర్చించేందుకు జులై తొలి వారంలో ఫార్మా కంపెనీలతో ప్రత్యేక సదస్సు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

అరుదైన వ్యాధులను ప్రాథమిక దశలోనే గుర్తించడం అత్యంత కీలకమని పేర్కొన్న మంత్రి, దీనికోసం ప్రత్యేక రిజిస్ట్రీ వ్యవస్థను అమల్లోకి తీసుకురానున్నట్లు తెలిపారు. ఐసీఎంఆర్ తరహాలో రాష్ట్రవ్యాప్తంగా అరుదైన వ్యాధుల నమోదును తప్పనిసరి చేస్తామని చెప్పారు. నవజాత శిశువుల్లో వ్యాధులను ముందుగానే గుర్తించేందుకు 'యూనివర్సల్ నియోనాటల్ స్క్రీనింగ్' విధానాన్ని ప్రవేశపెట్టేందుకు చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం, జిల్లా సత్వర చికిత్స కేంద్రాలను ఈ విధానంలో భాగస్వాములను చేయనున్నట్లు తెలిపారు.

అరుదైన వ్యాధుల నిర్వహణలో కేరళ రాష్ట్రం అనుసరిస్తున్న విధానాలను అధ్యయనం చేసి, రాష్ట్ర అవసరాలకు అనుగుణంగా మార్పులు చేసి అమలు చేయాలని అధికారులకు సూచించినట్లు మంత్రి చెప్పారు. ఈ అంశంపై ఇప్పటికే ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో చర్చించగా ఆయన సానుకూలంగా స్పందించారని తెలిపారు. విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ చొరవతో భాగస్వామ్య సంస్థలతో సంప్రదింపులు మరింత వేగవంతమయ్యాయని పేర్కొన్నారు. త్వరలోనే పాలసీ రూపకల్పన పూర్తి చేసి అమలుకు తీసుకురానున్నట్లు వెల్లడించారు.

వైద్య, ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్‌కుమార్ మాట్లాడుతూ అరుదైన వ్యాధిగ్రస్తులను అభా ఐడీ (డిజిటల్ హెల్త్ రిజిస్ట్రీ)తో అనుసంధానం చేయడం ద్వారా చికిత్సా వివరాలు సమగ్రంగా అందుబాటులో ఉంటాయని తెలిపారు. వైద్యులు అనుసరించాల్సిన చికిత్సా విధానాలపై పటిష్టమైన క్లినికల్ ప్రోటోకాల్స్ రూపొందించాల్సిన అవసరం ఉందన్నారు. వైద్య సిబ్బందికి ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు నిపుణుల టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేయాలని సూచించారు.

సదస్సులో పాల్గొన్న రోగుల తల్లిదండ్రులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు అరుదైన వ్యాధులకు అవసరమైన మందులు అందుబాటులో ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. హైదరాబాద్‌కు చెందిన చిన్నపిల్లల వైద్య నిపుణురాలు డాక్టర్ రమాదేవి నవజాత శిశువులకు పుట్టిన మూడు నుంచి నాలుగు రోజుల వ్యవధిలో స్క్రీనింగ్ నిర్వహించాలని సూచించారు. ఇండియన్ ఆర్గనైజేషన్ ఆఫ్ రేర్ డిసీజెస్ వ్యవస్థాపకుడు డాక్టర్ ముత్యాల రామయ్య రాష్ట్రంలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ ఏర్పాటు చేస్తే వైద్య సిబ్బందికి శిక్షణ అందించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

వేలూరు సీఎంసీ మాజీ ప్రొఫెసర్ డాక్టర్ బ్రిషా మాధురి మాట్లాడుతూ ఎముకలు, కండరాల సంబంధిత అరుదైన వ్యాధులను తొలిదశలో గుర్తిస్తే మెరుగైన ఫలితాలు సాధ్యమవుతాయని చెప్పారు. కేరళకు చెందిన డాక్టర్ నిషా వేణుగోపాల్ ఏఐ ఆధారిత డేటా ఇంటిగ్రేషన్ ద్వారా రిఫరల్ వ్యవస్థ మరింత సమర్థవంతంగా పనిచేస్తుందని వివరించారు. వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ప్రత్యేక రిహాబిలిటేషన్ కేంద్రాల ఏర్పాటు, మందుల లభ్యత, ఆర్థిక సహాయ వ్యవస్థలపై తమ సూచనలు వెల్లడించారు.

వర్చువల్‌గా సమావేశంలో పాల్గొన్న అరుదైన వ్యాధిగ్రస్తుల సంఘాల ప్రతినిధులు ప్రభుత్వం కొత్త పాలసీ రూపకల్పనకు సిద్ధపడటాన్ని స్వాగతించారు. బాధితుల సమస్యలను నేరుగా విని, వాటికి పరిష్కార మార్గాలు అన్వేషించేందుకు ప్రభుత్వం ముందుకు రావడం అభినందనీయమని పేర్కొన్నారు. అరుదైన వ్యాధిగ్రస్తుల సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని మంత్రి వారికి భరోసా ఇచ్చా.

# పూర్తి కావొచ్చిన మదనపల్లె ఫైల్స్ దగ్ధం కేసు..

**తిరుపతి (జర్నలిస్ట్ ఫైల్) :** మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఫైల్స్ దగ్ధం కేసులో సీఐడీ దర్యాప్తు పూర్తి కావొచ్చిందని రాష్ట్ర రెవెన్యూ, స్టాంపుల శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ వెల్లడించారు. త్వరలో బాధ్యులపై చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. బుధవారం తిరుపతి సమీపంలోని తిరుచానూరులో నూతన సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో భూముల రీ సర్వే 2.0 త్వరలో ప్రారంభమవుతుందని అన్నారు. వివాదంలో ఉన్న భూములను పరిష్కరిస్తామని ప్రజలకు ఆయన భరోసా ఇచ్చారు.



మత్స్యకారుల సమస్యలను పరిష్కరిస్తున్నామని తెలిపారు. ఏడాది కిందట జరిగిన దామినేడు భూ వ్యవహారాన్ని ఉద్దేశపూర్వకంగానే తెరపైకి తెచ్చారని విమర్శించారు. తిరుపతిలో జరిగిన కూటమి సభ సక్సెస్ కావడంతో తనపై ఆరోపణలు చేస్తున్నారని వైసీపీ నేతలపై ఆయన మండిపడ్డారు. చంద్రగిరి ఎమ్మెల్యే నాని, తాను ఇలాంటి ఆరోపణలకు భయపడే ప్రసక్తే లేదని పేర్కొన్నారు. భూములు కొనుగోలు చేసిన వ్యక్తికి.. తమకు ఎలాంటి సంబంధం లేదన్నారు. తమపై తప్పుడు ఆరోపణలు చేసిన వారిపై కేసులు పెట్టామని వివరించారు. ఏ ఇద్దరు కలిసి ఉండడం వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌కు ఇష్టం ఉండదని చెప్పారు. వైఎస్ జగన్ స్పైడర్ సినిమాలో సైకో విలన్‌లాగా ప్రవర్తిస్తున్నారంటూ తీవ్ర ఆరోపణలు చేశారు. కులాల మధ్య చిచ్చు పెట్టడమే గొడ్డలి పార్టీ లక్ష్యమని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు.

## భక్తుడికి.. భగవంతుడికి వారధి మనమిత్ర



(మొదటి పేజీ తరువాయి)

శ్రీశైలం శ్రీ భ్రమరాంభ మల్లిఖార్జున స్వామి దేవస్థానానికి రూ.1.77కోట్లు, ద్వారకాతిరుమలలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంకు రూ.1.54 కోట్లు, విజయవాడ శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివారి దేవస్థానానికి 1.53 కోట్లకు పైగా ఆదాయం సమకూరింది. వీటి తరువాత స్థానంలో సింహాచలం శ్రీ వరాహలక్ష్మీనరసింహ స్వామి దేవస్థానానికి రూ.1.04 కోట్ల మేర మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా సమకూరింది. వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆయలానికి కూడా మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా భారీగానే ఆదాయం సమకూరింది. ఈ ఆలయానికి నెలలో రూ.66.11 లక్షల ఆదాయం మనమిత్ర ద్వారా వచ్చింది.

**30 శాతం టికెట్లు మనమిత్ర ద్వారానే :** రాష్ట్రంలోని ప్రధాన ఆలయాల్లో 30 శాతం మేర దర్శనం, సేవల టికెట్లు మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ద్వారానే బుక్ అవుతున్నాయి. ఆలయాలు దర్శించాలనుకుంటున్న ప్రజానీకానికి మనమిత్ర చాలా హాయిగా మారింది. మామూలుగా అయితే ఆలయాల వద్ద రద్దీలో దర్శనం, సేవా టికెట్ల కోసం గంటల కొద్ది నిరీక్షించాల్సి వచ్చేంది. ఇప్పుడు అలా కాకుండా భక్తులు తమ చేతిలోని సెల్‌ఫోన్‌లో మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా కేవలం హాయ్ అని మెసేజ్ పంపితే చాలు, వారు వెళ్లాలనుకున్న ఆలయం వివరాలు, అక్కడ దర్శనం, సేవా టికెట్ల అందుబాటు అందులో చూపించేస్తుంది. వాట్సాప్‌లోనే దర్శనం, సేవా, తలనీలాల టికెట్లు బుక్ చేసుకుని వాటి పీడీఎఫ్‌లు కూడా అందులోనూ డౌన్‌లోడు చేసుకుంటున్నారు. దీనివల్ల మనమిత్ర వాడే భక్తులు తాము వెళ్లదలచిన ఆలయం వద్ద పెద్దగా వేచి చూడాల్సిన అవసరం లేకుండా పోతోంది.

**మనమిత్ర సేవా కేంద్రాలు :** రాష్ట్రంలోని కొన్ని ఆలయాల వద్ద మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా టికెట్లు బుక్ చేసుకున్న భక్తుల సౌకర్యార్థం ప్రత్యేకంగా మనమిత్ర సేవా కేంద్రాలు ఏర్పాటు చేశారు. దీంతో మనమిత్ర ద్వారా టికెట్లు బుక్ చేసుకున్న భక్తులు మనమిత్ర సేవా కౌంటర్లకు వద్దకు వెళ్లి అక్కడ మనమిత్ర భక్తుల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక క్యూలైన్లలో త్వరితగతిన దర్శనం ముగించుకుని వచ్చేస్తున్నారు. ఆలయాలు సందర్శించాలనుకునే ప్రజలు, భక్తులకు మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ అత్యంత సులభ సాధనంగా మారింది. ఎవ్వరినీ అడగాల్సిన అవసరం లేకుండా తమ మొబైల్ నుంచే కేవలం ఒక్క హాయ్ అన్న సందేశం పంపితే చాలు ఆలయాల సేవలన్నీ వారి చేతిలోని మొబైల్ లోనే తెలుసుకుని అక్కడి నుంచే టికెట్లు బుక్ చేసుకోగలుగుతున్నారు. రాబోయే రోజుల్లో మనమిత్ర ద్వారా ఆలయాలకు మనమిత్రద్వారా టికెట్ల బుకింగ్ సంఖ్య మరింత పెరిగే అవకాశాలున్నాయని ఆర్టీజీఎస్, దేవాదాయశాఖ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

# 'ఇంటింటికీ... యోగా'పై యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలి

అధికారులకు వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ ఆదేశాలు

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** యోగాంధ్ర కార్యక్రమాలు విజయవంతం కావడాన్ని స్ఫూర్తిగా తీసుకుని ఇంటింటికీ యోగాపై 'యాక్షన్ ప్లాన్' సిద్ధం చేయాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అధికారులను ఆదేశించారు. జిల్లా కేంద్రం నుంచి స్వర్ణ గ్రామ/ వార్డు సచివాలయం వరకు యోగాసనాల కార్యక్రమాలు జరిగే విధంగా సన్నాహాలు ప్రారంభించామని తెలిపారు. దైనందిన జీవితంలో యోగాసనాలు తప్పనిసరిగా ప్రజలు అనుసరించే విధంగా శాఖాపరంగా చర్యలు ఉండాలన్నారు. 13వ అంతర్జాతీయ యోగాదినోత్సవాన్ని తిరుపతిలో వచ్చే ఏడాది జూన్ 21న నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లపై అక్కడి జిల్లా కలెక్టర్, ఇతర అధికారులతో ఇప్పటి నుంచే చర్చిస్తుండాలని చెప్పారు. 'యోగాంధ్ర- 2026' కార్యక్రమాలు విజయవంతంగా ముగిసిన సందర్భాన్ని పురస్కరించుకుని వైద్య, ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్, ఆయుష్ డైరెక్టర్ రోణంకి గోపాలకృష్ణ, ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్,



డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ చక్రధర్ బాబు, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశ, జాయింట్ కలెక్టర్, ఇతర అధికారులతో బుధవారం మధ్యాహ్నం 'వర్చువల్' గా సమావేశమైన మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ అంచనాలకు మించి యోగ్రాంధ రాష్ట్ర స్థాయి కార్యక్రమం, జిల్లాల్లో జరిగిన అనుసంధాన కార్యక్రమాలు విజయవంతంగా జరిగాయని, అందరికీ ప్రభుత్వం తరఫున అభినందనలు తెలియచేస్తున్నానని తెలిపారు.

2025లో మాదిరిగానే 2026లో కొనసాగించిన విధంగానే కాకుండా.. 'ఇంటింటికీ యోగా' కింద ఏడాది పొడవునా జరిగేలా సంస్థాగత నిర్మాణం జరగాలని పేర్కొన్నారు. ఇంటింటికీ యోగా, సంపూర్ణ యోగాకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. యోగా కార్యక్రమాల నిర్వహణకు ఆంధ్రప్రదేశ్ యోగా అండ్ నేచురోపతి ప్రచార పరిషత్తు త్వరలో ఏర్పడుతుందన్నారు. దీనికనుగుణంగా సచివాలయాల స్థాయిలో శాశ్వత యోగా మందిరాలు నడిపేందుకు, యోగా పర్యవేక్షణకు జిల్లా, మండలాల స్థాయిలో అధికారుల నియామకానికి ముఖ్యమంత్రి ఆమోదం తెలిపారని, దీనికనుగుణంగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్‌కుమార్ మాట్లాడుతూ యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొనే అవకాశం రావడాన్ని 'గోల్డెన్ ఛాన్స్ 'గా తాను భావిస్తున్నానని తెలిపారు. ఏడాదిపొడవునా యోగా కార్యక్రమాల నిర్వహణకు అవసరమైన అన్ని చర్యలూ తీసుకుంటామని తెలిపారు. ఆయుష్ డైరెక్టర్ రోణంకి గోపాలకృష్ణ మాట్లాడుతూ 2025, 2026 లో మాదిరిగానే 2027లో తిరుపతిలో నిర్వహించే యోగాంధ్ర కార్యక్రమాల్ని జరిపేందుకు ఇప్పటినుంచే అవసరమైన చర్చలు ప్రారంభిస్తామన్నారు. ఇంటింటికీ యోగా కింద ప్రజల్లో అవగాహన పెంచేందుకు ఆయుష్ శాఖ తరఫున అవసరమైన చర్యలు చేపడతామన్నారు. ఈ సందర్భంగా యోగాంధ్ర కార్యక్రమాల నిర్వహణలో చురుగ్గా వ్యవహరించిన అధికారులు, ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు అందచేశారు.

## పెగడపల్లి రైతు వేదికలో విత్తనమేళా ప్రారంభం



పెగడపల్లి, జూన్ 24 (జర్నలిస్ట్ ఫైల్) :

జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల కేంద్రంలో గల రైతు వేదికలో విత్తనమేమేళాను మండల వ్యవసాయ అధికారి శ్రీకాంత్ ఏఎంసి చైర్మన్ బుర్ర రాములు గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రైతులు వాన కాలంలో పంటలు ఎంపిక వర్షాధార పరిస్థితిల వల్ల వర్షం అలాగే కాలువ మీద ఆధారపడే రైతులు ఆరుతడి పంటలు అయినటువంటి కంది పెసర మరియు మినుములు పండించాలని, అదేవిధంగా యూరియా బుకింగ్ యాప్ ద్వారా మాత్రమే యూరియా అందజేయబడుతుందని, పంటల వైవిధ్యంలో భాగంగా ఆయిల్ ఫామ్ పంట సాగు చేయాలని, వరి విత్తనాలు కేవలం ప్రభుత్వం సూచించిన ఏడు సన్న రకాలను వేసుకోవాలని సూచించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నందగిరి సొసైటీ చైర్మన్ కర్ర భాస్కర్ రెడ్డి, సర్పంచులు ఒరుగల అరుణ- శ్రీనివాస్, బలరాం రెడ్డి, శ్రీవాణి సుధాకర్ రెడ్డి,ఏఈవోలు అక్షయ్ కుమార్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కడారి తిరుపతి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు,సొసైటీ సీఈవో, విత్తన డీలర్లు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నాయబ్ తహసిల్దార్ కు వినతి పత్రం సమర్పించిన లింగాపూర్ గ్రామ ఉప్పు పల్లె ప్రజలు



పెగడపల్లి, జూన్ 24 (జర్నలిస్ట్ ఫైల్) :

జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం లింగాపూర్ అనుబంధ గ్రామమైన ఉప్పు పల్లె ప్రజలు స్మశాన వాటిక దారి ఆక్రమణకు గురైందని నాయబ్ తహసిల్దార్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉప్పు పల్లె స్మశాన వాటిక దారి ఆక్రమణకు గురైందని ఉపాధి హామీ పథకంలో త్రోవను మంజూరు చేయగా కావాలని కొంతమంది అడ్డుకొని ఇబ్బందులు సృష్టిస్తున్నారని అక్కడ ఉన్నటువంటి ప్రభుత్వ భూమిని కాపాడి స్మశాన వాటిక రోడ్డును బాగు చేయాలని ఉప్పు పల్లె గ్రామ ప్రజలు మహిళలు మండల నాయబ్ తహసిల్దార్ కు వినతి పత్రంసమర్పించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా నాయబ్ తహసిల్దార్ స్పందించి సర్వేయర్ ను పంపి ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకుంటామని స్మశాన వాటిక రోడ్డు నిర్మాణాన్ని సక్రమంగా జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కాశెట్టి వీరేశం, ఉప సర్పంచ్ గజ్జి రమ-తిరుపతి, మహిళలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రాయికల్ బస్తీ దవాఖానకు ప్రజల మన్ననలు









రాయికల్, జూన్ 24 (జర్నలిస్ట్ ఫైల్) :

పట్టణంలోని బస్తీ దవాఖాన పేదలకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తూ ప్రజల మన్ననలు పొందుతోంది. రోజూ 150 మందికి పైగా రోగులు ఓపీ సేవలు పొందుతుండటంతో ప్రభుత్వ వైద్య సేవలపై ప్రజల్లో విశ్వాసం పెరుగుతోంది.తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ దవాఖానలో వైద్యుడు, స్టాఫ్ నర్స్, నర్సింగ్ సిబ్బంది సేవలందిస్తున్నారు.అవసరమైన మందులు, ప్రాథమిక రోగ నిర్ధారణ పరీక్షలు ఉచితంగా అందుబాటులో ఉన్నాయి. సోమవారం నుంచి శనివారం వరకు ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు వైద్య సేవలు అందిస్తున్నారు.ఈ సందర్భంగా వైద్యుడు డాక్టర్ సాబీర్ మహమ్మద్ మాట్లాడుతూ, ఓపీ సేవలతో పాటు గర్భిణులు, బాలింతలకు పరీక్షలు, టీకాలు, కుటుంబ నియంత్రణ కౌన్సెలింగ్, రక్తహీనత, షుగర్, బీపీ తదితర వ్యాధులకు చికిత్సతో పాటు మొత్తం 57 రకాల వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. అవసరమైన రోగులను సీహెచ్‌సీలు, ఇతర ప్రభుత్వ ఆసుపత్రులకు రెఫర్ చేస్తున్నామని చెప్పారు. పట్టణ పేదలకు సకాలంలో నాణ్యమైన వైద్య సేవలు అందించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు.

## బోర్నపల్లికి బస్సు సర్వీసులు పెంచాలి



**రాయికల్, (జర్నలిస్ట్ ఫైల్) :** కడెంజగిత్యాల మార్గంలో నడిచే ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణికుల రద్దీ రోజురోజుకూ పెరుగుతోంది. ముఖ్యంగా బోర్నపల్లి గ్రామానికి వచ్చే బస్సుల్లో ప్రయాణికులకు సీట్లు దొరకకపోవడంతో పాటు నిలబడేందుకు కూడా స్థలం లేక ఇబ్బందులు పడుతున్నారు. బస్సుల కోసం ఎక్కువసేపు వేచి ఉండాల్సి వస్తోందని, బస్సు వచ్చినా రద్దీ కారణంగా ఎక్కలేని పరిస్థితులు నెలకొంటున్నాయని గ్రామస్థులు తెలిపారు.

విద్యార్థులు, ఉద్యోగులు, మహిళలు, వృద్ధులు ప్రతిరోజూ ఈ సమస్యను ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని కడెంజగిత్యాల మార్గంలో బోర్నపల్లి గ్రామానికి అదనపు ఆర్టీసీ బస్సు సర్వీసులు ఏర్పాటు చేసి రవాణా ఇబ్బందులను పరిష్కరించాలని గ్రామస్థులు, ప్రయాణికులు ఆర్టీసీ అధికారులను కోరుతున్నారు.

## జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఘనంగా ప్రతిభా పురస్కారాలు



కడప జిల్లా, జూన్ 24 (జర్నలిస్ట్ ఫైల్) :

ఎర్రగుంట్ల పరిషత్ (బాలుర) ఉన్నత పాఠశాలలో పదో తరగతి ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం, ప్రతిభా పురస్కారాల ప్రదానోత్సవం జరిగింది. ఈ ఏడాది పదో తరగతి పరీక్షల్లో మండల స్థాయిలో ప్రథమ స్థానం సాధించిన ఎం. సంగీత, ద్వితీయ స్థానం సాధించిన ఎన్. రామ్ చరణ్, మరియు తృతీయ స్థానం సాధించిన పి. సమీరా లతో పాటు 550 కి పైగా మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు, ఇతర ప్రోత్సాహక బహుమతులను అందజేశారు.ఉపాధ్యాయుల ఉదారత బహుమతుల పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయులు గొంటుముక్కల గోవిందు తమ తల్లిదండ్రులు గుంటుముక్కల వెంకట రాముడు, సంజమ్మ గార్ల జ్ఞాపకార్థం 550 కి పైగా మార్కులు సాధించిన విద్యార్థులకు గొంటుముక్కల పురస్కారం అందించి అభినందించారు.నగదు పారితోషికాలు హిందీ ఉపాధ్యాయిని పావని మేడం తమ కుమారుడు రోహిత్ పేరు మీదుగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన ఎం. సంగీత, ఎన్. రామ్ చరణ్, పి. సమీరా లకు ఒక్కొక్కరికి ₹,500 చొప్పున నగదు బహుమతి అందించారు. అలాగే మరో హిందీ ఉపాధ్యాయిని సుబ్బమ్మ మేడం ద్వితీయ స్థానంలో నిలిచిన ఎన్. రామ్ చరణ్ కు ₹,000 రూపాయలు, గణిత ఉపాధ్యాయులు జి. వెంకట రమణ రామ్ చరణ్ కు ₹,500 రూపాయల నగదు పారితోషికాన్ని అందజేశారు. (ఎన్. రామ్ చరణ్ మొత్తం ₹13,000 నగదు బహుమతి అందుకున్నారు).ప్రత్యేక బహుమతులు: ఆర్ట్ మాస్టర్ పరదేశి ఓబన్న (యోహాన్) విద్యార్థులను ప్రోత్సహిస్తూ ప్రథమ స్థానంలో నిలిచిన ముగ్గురు అమ్మాయిలకు విలువైన 'ధర్మవరం పట్టుచీరలు', అబ్బాయిలలో ప్రథమంగా నిలిచిన ముగ్గురు విద్యార్థులకు ₹1616/- చొప్పున నగదు బహుమతిగా ఇచ్చారు.ఈ సందర్భంగా పాఠశాల (ఎఫ్ఏసీ) ప్రధానోపాధ్యాయులు ఎం. గురు భాస్కర్ రెడ్డి మాట్లాడుతు ఉపాధ్యాయుల సహకారంతో విద్యార్థులు సాధించిన ఈ విజయం ఎంతో గర్వకారణమని కొనియాడారు. ప్రస్తుతం పదో తరగతి చదువుతున్న విద్యార్థులు కూడా వీరిని స్ఫూర్తిగా తీసుకుని, ఇంతకంటే ఉన్నతమైన విజయాలు సాధించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొని విజేతలకు శుభాకాంక్షలు తెలిపారు.


## అలంఖాన్‌పల్లి మొహర్రం ఉత్సవాల్లో పాల్గొన్న టీడీపీ జోనల్ కో ఆర్డినేటర్ రెడ్డెప్ప శ్రీనివాస రెడ్డి



కడప జిల్లా, జూన్ 24 (జర్నలిస్ట్ ఫైల్) :

కడప మకాన్ వద్ద ప్రత్యేక ప్రార్థనలుపవిత్ర చాదర్ సమర్పించిన శ్రీనివాస రెడ్డిసమాజంలో శాంతి, సామరస్యాలు వర్ధిల్లాలని ఆకాంక్షకడప:కడప నగరంలోని అలంఖాన్‌పల్లిలో అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న మొహర్రం ఉత్సవాల్లో టీడీపీ జోనల్ కో-ఆర్డినేటర్ శ్రీ రెడ్డెప్ప శ్రీనివాస రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన అలంఖాన్‌పల్లిలోని పీర్ల మకాన్‌ను దర్శించుకున్నారు. మకాన్ వద్ద ముస్లిం సంప్రదాయాల ప్రకారం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, పవిత్ర చాదర్‌ను సమర్పించారు.ఈ సందర్భంగా శ్రీ రెడ్డెప్ప శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ, సమాజంలో శాంతి, సామరస్యం, మరియు సౌభ్రాతృత్వం మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని తాము ప్రత్యేకంగా ప్రార్థించినట్లు ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు, మత పెద్దలు, స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఓటర్ల ధృవీకరణపై గందరగోళం వద్దు ప్రొద్దుటూరు కాంగ్రెస్ ఇంచార్జ్ ఇర్ఫాన్ బాషా




కడప జిల్లా, జూన్ 24 (జర్నలిస్ట్ ఫైల్) :

ప్రొద్దుటూరు ఓటరు ఇళ్ల వద్దకే వెళ్లి సేవలు అందించాలి: దీూాలకు సూచనఅర్హులైన ప్రతి ఒక్కరి ధృవీకరణ పూర్తికి రాజకీయ పార్టీల నేతలు సహకరించాలిసమస్యలు ఉంటే నేరుగా నన్ను సంప్రదించవచ్చు: ఇర్ఫాన్ బాషా హామీప్రొద్దుటూరు:ఓటరు ధృవీకరణ మరియు స్పెషల్ ఇంటెన్సివ్ రెవిషన్ ఫారాల నమోదు ప్రక్రియపై ఓటర్లు ఎలాంటి భయాందోళనలకు, గందరగోళానికి గురికావద్దని ప్రొద్దుటూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఇర్ఫాన్ బాషా సూచించారు. మంగళవారం ప్రొద్దుటూరులోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఈ సందర్భంగా ఇర్ఫాన్ బాషా ఓటర్లకు ఫారాలను దశలవారీగా, సరైన పద్ధతిలో ఎలా నింపాలో వివరంగా అవగాహన కల్పించారు. ఫారాలు నింపే సమయంలో ముందుగా సూచనలను పూర్తిగా చదువుకోవాలని, అవసరమైన పత్రాలను సరిచూసుకోవాలని కోరారు. ఫారం పూర్తి చేసిన తర్వాత అన్ని వివరాలను మరోసారి పరిశీలించుకుని (రీ-వెరిఫై) మాత్రమే అధికారులకు సమర్పించాలని ఆయన ఓటర్లకు స్పష్టం చేశారు.ఇళ్లకు వెళ్లాల్సిందే.. కార్యాలయాలకు పిలవద్దు:బూత్ లెవల్ ఆఫీసర్లు (దీూాలు) నేరుగా ఓటర్ల ఇళ్ల వద్దకే వెళ్లి వారికి పూర్తి వివరాలు తెలియజేయాలని ఇర్ఫాన్ బాషా డిమాండ్ చేశారు. ఫారాలు నింపడంలో ప్రజలకు దీూాలు సహాయం చేయాలన్నారు. అలా కాకుండా మార్గదర్శకత్వం పేరిట ఓటర్లను సచివాలయాలు, దీూా కార్యాలయాల చుట్టూ తిప్పడం సరైన విధానం కాదని ఆయన హితవు పలికారు.రాజకీయ పార్టీల సమన్వయం అవసరం:నియోజకవర్గంలోని అన్ని రాజకీయ పార్టీల బూత్ స్థాయి నాయకులు, ప్రతినిధులు, సహాయకులు దీూాలతో సమన్వయం చేసుకుంటూ ఈ ఓటరు ధృవీకరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఇంకా ధృవీకరణ పూర్తికాని ఓటర్ల జాబితాలను సేకరించి, వారిని గుర్తించి, అర్హులైన ప్రతి ఓటరు ఈ ప్రక్రియను పూర్తి చేసుకునేలా చొరవ చూపాలని కోరారు.ఏ పార్టీ వారైనా.. సమస్య వస్తే పరిష్కరిస్తా:అవసరమైన అన్ని పత్రాలు ఉన్నప్పటికీ ఓటరు నమోదు లేదా ధృవీకరణ ప్రక్రియలో ఏ రాజకీయ పార్టీకి చెందిన ఓటరు, కార్యకర్త, నాయకుడు లేదా సాధారణ పౌరుడు ఇబ్బందులు ఎదుర్కొంటే నేరుగా తనను సంప్రదించవచ్చని ఇర్ఫాన్ బాషా హామీ ఇచ్చారు. అలాంటి సమస్యలను వెంటనే సంబంధిత ఎంఆర్వో (వీూా), మున్సిపల్ కమిషనర్ తదితర అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కారానికి కృషి చేస్తానని స్పష్టం చేశారు. నియోజకవర్గ ప్రజలందరూ ఈ ప్రక్రియ సాగుతున్నంత కాలం ప్రశాంతంగా ఉంటూ, పరస్పర సహకారంతో విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు

## సమస్యల పరిష్కారమే ధ్యేయం జమ్మలమడుగులో ఘనంగా ప్రజా దర్బార్



కడప జిల్లా, జూన్ 24 (జర్నలిస్ట్ ఫైల్) :

బాధితుల నుంచి దరఖాస్తుల స్వీకరణ75 సీఎంర్ఫ్ దరఖాస్తులపై సంతకాలు చేసిన టీడీపీ జిల్లా అధ్యక్షుడు భూపేష్ రెడ్డిజమ్మలమడుగు:ప్రజల సమస్యలను పరిష్కరించడమే ధ్యేయంగా జమ్మలమడుగు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం 'ప్రజా దర్బార్' కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. టీడీపీ జిల్లా అధ్యక్షుడు భూపేష్ రెడ్డి నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమానికి నియోజకవర్గ నలుమూలల నుండి ప్రజలు, బాధితులు భారీ సంఖ్యలో తరలివచ్చి తమ సమస్యలను విన్నవించుకున్నారు.ముఖ్యంగా దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలతో బాధపడుతూ, ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స చేయించుకుని ఆర్థిక సహాయం కోసం ఎదురుచూస్తున్న పలువురు నిరుపేద బాధితులు ముఖ్యమంత్రి సహాయ నిధి సీఎంర్ఫ్ కొరకు భూపేష్ రెడ్డిని ఆశ్రయించారు. బాధితుల కష్టాలను ఓపికగా విన్న ఆయన తక్షణమే స్పందించారు. ప్రజా దర్బార్‌లో భాగంగా వచ్చిన సుమారు 75 సీఎంర్ఫ్ దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి, వాటిపై వెంటనే సంతకాలు చేశారు. ఈ నిధులను వీలైనంత త్వరగా లబ్ధిదారులకు అందేలా చూస్తామని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వ ధ్యేయానికి అనుగుణంగా ప్రజలందరికీ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ ప్రజా దర్బార్ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు, నియోజకవర్గ కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో యాంటీ డ్రగ్స్ అవగాహన కార్యక్రమం



గంగాధర్, జూన్ 24 (జర్నలిస్ట్ ఫైల్) :

మాదక ద్రవ్యాల నిర్మూలన మరియు యువతలో అవగాహన పెంపొందించేందుకు గంగాధర ఎస్సై వంశీకృష్ణ ఆధ్వర్యంలో మంగళవారం రోజున గట్టుభూత్కూర్‌లోని జడ్పీహెచ్ఎస్ (గ్రాసూ) పాఠశాలలో యాంటీ డ్రగ్స్ అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా విద్యార్థులకు మాదక ద్రవ్యాల వల్ల కలిగే శారీరక, మానసిక, సామాజిక దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు. యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండి విద్య, క్రీడలు మరియు సృజనాత్మక కార్యక్రమాలపై దృష్టి సారించాలని ఎస్సై వంశీకృష్ణ సూచించారు.కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు యాంటీ డ్రగ్స్ అంశంపై వ్యాసరచన, పెయింటింగ్, చిత్రలేఖనం, వాలీబాల్‌తో పాటు వివిధ పోటీ కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది.ఈ పోటీల ద్వారా విద్యార్థులలో మాదక ద్రవ్యాల పట్ల వ్యతిరేక భావన పెంపొందించడంతో పాటు వారి ప్రతిభను వెలికితీసే ప్రయత్నం చేశారు. అనంతరం నిర్వహించిన పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేసి అభినందించారు. మాదక ద్రవ్యాల నిర్మూలనలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పోలీసు సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు

# అంబేద్కర్ నగర్ హత్య నిందితుల అరెస్ట్




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా (జర్నలిస్ట్ ఫైల్) :** చుంచుపల్లి మండలం అంబేద్కర్ నగర్ గ్రామపంచాయతీలో ఇనగంటి నాగరాజు హత్య కేసులో నిందితుల అరెస్టు. డి.ఎస్.పి ఆదినారాయణ తెలిపిన వివరాల ప్రకారం అంబేద్కర్ నగర్ కు చెందిన శివాజీ సన్నాఫ్ శ్రీను అను అతను తన భార్యను అదే గ్రామానికి చెందిన ఇనగంటి నాగరాజు వెంట పడి వేధిస్తున్నాడు అని భర్త కి చెప్పగా 21 జూన్ 2026 న రాత్రి 10 : 20 గంటల సమయంలో సాధన శివాజీ అతని భార్య నాగేశ్వరి అతని చెల్లెలు పరిశుద్ధ అలియాస్ ప్రమీల పథకం ప్రకారంగా నాగరాజుని చంపాలని నిర్ణయించుకొని సాధన శివాజీ భార్య చెల్లెలి ప్రోద్బలంతో అదే రోజు రాత్రి 10 20 గంటల సమయంలో నాగరాజు ఇంటికి వెళ్లి ఇంటిలో పడుకుని ఉన్న నాగ రాజుని కత్తితో పొడిచి పారిపోగా మంగళవారం శివాజీ ఇంటికి వచ్చినాడని సమాచారం మేరకు ఇన్స్పెక్టర్ ఎం కరుణాకర్ తన సిబ్బందితో శివాజీ ఇంటికి వద్దకు వెళ్లి అరెస్టు చేసి విచారించి అరెస్టు చేసి అతని వద్దనుండి నాగరాజుని పొడిచి చంపిన కత్తినీ అతని ఒంటిపై ఉన్న టీ షర్టును స్వాధీన పరుచుకొని రిమాండ్ చేయటం జరిగిందని కొత్తగూడెం డిఎస్పి ఆదినారాయణ మీడియా సమావేశంలో తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్ సీఐ కరుణాకర్,టూ టౌన్ ఎస్ఐ లు రాజ శేఖర్, జీవన్ రాజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యునిగా బూడిద గణేష్ ఎన్నిక

**మంథని (జర్నలిస్ట్ ఫైల్) :** తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యునిగా మంథనికి చెందిన బూడిద గణేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ నెల 20, 21, 22 తేదీల్లో మహబూబ్‌నగర్ జిల్లాలో జరిగిన తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం నాలుగవ రాష్ట్ర మహాసభల్లో ఈ నియామకం జరిగింది.ఈ సందర్భంగా బూడిద గణేష్ మాట్లాడుతూ, పెద్దపల్లి జిల్లాలో శ్రమజీవులు, కార్మికులు మరియు కర్షకులు ఎదుర్కొంటున్న సమస్యలపై సమరశీల పోరాటాలు నిర్వహిస్తామని, తద్వారా జిల్లాలో వ్యవసాయ కార్మిక ఉద్యమాన్ని మరింత బలోపేతం చేస్తామని స్పష్టం చేశారు. అణగారిన ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాడుతూ, పేద ప్రజల గొంతుకగా వ్యవసాయ కార్మిక సంఘం నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. శ్రమ దోపిడీ, బానిసత్వం మరియు కుల వివక్షకు గురవుతున్న వారిని సంఘటితం చేస్తూ, కార్మిక-కర్షక మైత్రి కోసం కృషి చేస్తామని తెలిపారు. దళితులు, గిరిజనులు, బడుగు బలహీన వర్గాలకు ఎటువంటి కష్టం వచ్చినా ఎర్రజెండా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. తన ఉద్యమ ప్రస్థానంలో సహకరిస్తున్న శ్రేయోభిలాషులు, మేధావులు, అభ్యుదయ వాదులు మరియు పాత్రికేయ మిత్రులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.



# గ్రామీణ పోస్టల్ శాఖ ఉద్యోగుల నిరసన, ధర్నా



**చింతూరు, (జర్నలిస్ట్ ఫైల్) :** అఖిలభారత గ్రామీణ డాక్ సేవక్ యూనియన్ ( ఎ ఐ జి డి ఎస్ యు ) ( పోస్టల్ డిపార్ట్మెంట్ )పిలుపు మేరకు మంగళవారం దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న నిరసన ధర్నాలు ఆందోళన కార్యక్రమాలను విజయవంతం చేయాలని రాజమండ్రి డివిజనల్ సెక్రటరీ పైడిశెట్టి భూలోకం పిలుపునిచ్చారు. ఈ పిలుపు మేరకు మంగళవారం చింతూరు సబ్ డివిజన్ లోని గ్రామీణ పోస్టల్ శాఖ ఉద్యోగులు చింతూరులోని సబ్ పోస్ట్ ఆఫీస్ ముందు పోస్టల్ ఉద్యోగి అల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో తమ డిమాండ్ల సాధన కోసం నిరసన తెలుపుతూ ధర్నా నిర్వహించారు. తమ డిమాండ్స్ అయిన గ్రామీణ పోస్టల్ శాఖ ఉద్యోగులకు 8వ కేంద్ర వేతన కమిషన్ పరిధిలో చేర్చడం, లేదా ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలని, అలాగే సాధారణ ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా పెన్షన్ పథకాన్ని ప్రవేశపెట్టాలని, 1972 ప్రకారం గ్రాడ్యుటి మంజూరు చేయాలని,, జాతీయ ఉద్యోగులకు లభించే ప్రయోజనాలకు సమానమైన ప్రయోజనాలతో గ్రామీణ పోస్టల్ ఉద్యోగస్తులను రెగ్యులర్ చేయాలని, సుప్రీం కోర్ట్ 2004 ముందు చేసిన సూత్రాల ప్రకారం పాత పెన్షన్ ప్రయోజనాలను లెక్కించాలని, అలాగే 8 గంటల పని విధానాన్ని ప్రవేశపెట్టాలని,, అంతకంటే ఎక్కువ పని చేస్తున్న వాస్తవ పరిస్థితిని గుర్తించాలని, అదనంగా నిర్వహించే పనికి అదనంగా పారితోషికం పెంచాలని కోరారు. కేంద్ర మాజీ జనరల్ సెక్రెటరీ ఎస్ఎస్ మహాదేవయ్య ను విధుల్లోకి తీసుకోవాలని కోరుతూ నినాదాలు చేశారు. అలాగే పోస్టల్ శాఖ ఉద్యోగులపై, నాయకులపై జరుగుతున్న కక్ష సాధింపు, ప్రతీకార చర్యలను ఉపసంహరించుకోవాలని కోరుతూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో అల్లి శ్రీనివాసరావు తో పాటు, పులి వెంకటనారాయణ, బాదం దుర్గాప్రసాద్, మణికంఠ( రామవరం) క్రాంతి వర్ధన్, శ్రీనివాస్, మణికంఠ( రామవరం)రాజు ( లక్కవరం) తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండి ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలి - జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్

- పాల్వంచ గురుకుల పాఠశాలలో మాదక ద్రవ్యాల నిర్మూలనపై అవగాహన సదస్సు








**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా (జర్నలిస్ట్ ఫైల్) :** పాల్వంచ పోలీస్ స్టేషన్ పరిధిలోని లక్ష్మీదేవిపల్లి గ్రామంలో గల బాలుర గురుకుల పాఠశాలలో మాదక ద్రవ్యాల నిర్మూలనపై అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా ఎస్పి రోహిత్ రాజు పాఠశాల విద్యార్థుల నుండి గౌరవ వందనాన్ని స్వీకరించి,అనంతరం వన మహోత్సవంలో భాగంగా పాఠశాల పరిధిలో మొక్కలు నాటారు. అనంతరం మాదక ద్రవ్యాల నిర్మూలన అవగాహన కార్యక్రమంలో పాల్గొని ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ యువత దేశానికి వెన్నుముక లాంటివారు, క్షణకాలపు ఆనందం కోసం మత్తు పదార్థాల వైపు ఆకర్షితులై, తమ బంగారు భవిష్యత్తును, తల్లిదండ్రుల ఆశలను చేతులారా నాశనం చేసుకుంటున్నారని, మాదక ద్రవ్యాల వల్ల శారీరకంగా మానసికంగా ఆరోగ్యం దెబ్బతినడమే కాకుండా కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడుతుందని తెలియజేశారు. విద్యార్థులు స్నేహితుల ఎంపికలో జాగ్రత్తగా ఉండాలని, వైజ్ఞానిక పరిజ్ఞానం పిల్లలకు అవసరమని, సినిమాలలోని మంచిని గ్రహించి చెడుని వదిలేయాలని, చదువుల్లో లేదా వ్యక్తిగత జీవితంలో ఒత్తిడి నుండి ఉపశమనానికై క్రీడలపై ఆసక్తి చూపాలని, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పిల్లల ప్రవర్తన కదలికలను గమనిస్తూ ఉండాలని సూచనలు చేశారు.అనంతరం సైబర్ నేరాల గురించి మాట్లాడుతూ అత్యాశకు పోయి త్వరితగతిన డబ్బును సంపాదించాలనే ఆలోచనతో చాలామంది సైబర్ నేరాల బారిన పడి కష్టపడి సంపాదించిన నగదును కోల్పోతున్నారని, చదువుకున్నవారే ఎక్కువమంది సైబర్ నేరాలు బారిన పడుతున్నారని తెలిపారు.ఓటీపి ట్రాప్,ఆన్లైన్ ట్రేడింగ్,సోషల్ మీడియాల ద్వారా ప్రస్తుతం జరుగుతున్న సైబర్ నేరాల గురించి వివరించారు.విద్యార్థినులకు సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కలిగి ఉండాలని, సోషల్ మీడియాలో వ్యక్తిగత సమాచారాన్ని గోప్యంగా ఉంచాలని, మహిళల భద్రతపై పలు సూచనలు చేశారు. మహిళలకు, విద్యార్థినులకు రక్షణగా జిల్లాలో షీ టీమ్స్ పనిచేస్తున్నాయని, అత్యవసర సమయాల్లో 1098 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేయాలని సూచనలు చేశారు.అనంతర రోడ్డు భద్రతా నియమాలను పాటించడంలో స్వీయ క్రమశిక్షణ కలిగి ఉంటే చాలావరకు రోడ్డు ప్రమాదాలను అరికట్టవచ్చని, హెల్మెట్ వినియోగం,సీటు బెల్ట్ ప్రాధాన్యత,డిఫెన్సివ్ డ్రైవింగ్ నియమాల గురించి వివరించారు. డ్రంక్ అండ్ డ్రైవ్,ర్యాష్ డ్రైవింగ్,సెల్‌ఫోన్ డ్రైవింగ్,రాంగ్ రూట్,సిగ్నల్ జంపింగ్,ఓవర్ లోడ్ వలన కలిగే ప్రమాదాల గురించి వివరించారు.సుమారు 300మందికి పైగా విద్యార్థులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో పాల్వంచ డిఎస్పి ఆర్. సతీష్ కుమార్, ఎస్బిఐ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, పాల్వంచ సీఐ సతీష్, ఎక్సైజ్ సీఐ ప్రసాద్, పోలీసు అధికారులు,పాఠశాల కళాశాల, అధ్యాపకులు, ఉపాధ్యాయులు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# సర్పంచ్ ల సంఘం మండలాధ్యక్షుడు గా రామారావు



**నేలకొండపల్లి, (జర్నలిస్ట్ ఫైల్) :** సర్పంచ్ల సంఘం మండలాధ్యక్షుడు గా రాజారాం పేట సర్పంచ్ రాయపూడి రామారావు ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కేంద్రంలోని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయం లో మంగళవారం సర్పంచ్ ల సమావేశం ను నిర్వహించారు. ఈ సమావేశంలో సంఘం ఎన్నిక జరిగింది. అధ్యక్షుడు గా రాయపూడి రామారావు (రాజారాంపేట), ఉపాధ్యాక్షులు గా గరిడేపల్లి సుజాత (సుర్దేపల్లి), ఆశోకరాణి (మంగాపురం తండా), ప్రధాన కార్యదర్శి గా పవన్ (రామచంద్రాపురం), కార్యదర్శులు గా రావెళ్ల జ్యోతి (గువ్వలగూడెం), బోయిన వేణు (రాయగూడెం), కుక్కల నరేష్ (పైనంపల్లి), కోశాధికారి గా తేజవాత్ శివాజీ (ఆజయ్ తండా), కార్యవర్గ సభ్యులు గా విశాల, పొట్ట లక్ష్మి , బొడ్డు రాంబాబు, గుండపనేని లక్ష్మణావు లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# తిరుమలాపురం లో నూతన ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు



**నేలకొండపల్లి, (జర్నలిస్ట్ ఫైల్) :** మండలం లోని తిరుమలాపురం పంచాయతీలో నూతన ట్రాన్స్ ఫార్మర్ ను ఏర్పాటు చేశారు. పంచాయతీ సర్పంచ్ కమదన ప్రవీణ్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో లో వోల్టేజీ సమస్య తీరనున్నదన్నారు. ప్రజలు విద్యుత్ ను పొదుపుగా వాడుకోవాలని సూచించారు. పంచాయతీలో అన్ని వార్డులలో విద్యుత్ సమస్యలు లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కారం కొరకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వీరబాబు, వార్డు సభ్యులు లక్ష్మి తిరపతమ్మ, విజయబాయి, రమాదేవి, కిషన్, శాంత, రవి, సునీత, విద్యుత్ సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి



**చింతూరు, (జర్నలిస్ట్ ఫైల్) :** భారతీయ జన సంఘ పార్టీ వ్యవస్థాపకుల్లో ఒకరైన, మహోన్నత జాతీయవాది డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి ని మంగళవారం చింతూరులో ఘనంగా నిర్వహించారు. చింతూరు యస్టీ కాలనీ 12 వ వార్డు, బూత్ నెం.346 లో మాజీ బిజెపి మండల అధ్యక్షులు డివియస్ రమణ రెడ్డి (చిట్టిబాబు) ఆధ్వర్యంలో ముఖ్య అతిథి గిరిజన మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు పాయం వెంకయ్య ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ సమైక్యత, జాతీయత, దేశాభివృద్ధి కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు డా. శ్యామ ప్రసాద్ ముఖర్జీ సేవలు చిరస్మరణీయమైనవని కొనియాడారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి బీజేపీ కార్యకర్త కట్టుబడి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు అశోక్ కుమార్ దొర, జారీ బొజ్జమ్మ, కాశి, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# జన సైనికులుగా పార్టీ సిద్ధాంతాలను జనంలోకి తీసుకెళ్ళాలి

## - రాష్ట్ర అధ్యక్షులు వేముల శంకర్ గౌడ్



**రాజేంద్రనగర్, జూన్ 24 :** జనసేన అధినేత, ఆంధ్ర ప్రదేశ్ ఉప ముఖ్య మంత్రి పవన్‌కల్యాణ్ సిద్ధాంతాలకు యువకులు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని రాష్ట్ర అధ్యక్షులు వేముల శంకర్ గౌడ్, హైదరాబాద్ ఇన్చార్జ్ దామోదర్ రెడ్డి లు తెలిపారు. మంగళవారం అత్తాపూర్ సర్కిల్ పరిధిలోని యువకులు గోదాల భాస్కర్ యాదవ్ ఆధ్వర్యంలో 50 మంది యువకులు శంకర్ గౌడ్ సమక్షంలో జనసేన పార్టీలో చేరారు. పార్టీ లో చేరిన వారికి జనసేన కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా శంకర్ గౌడ్ మాట్లాడుతూ... జనసేన పార్టీలో చేరిన యువకులకు సరైన అవకాశాలు కల్పిస్తూ కంటికి రెప్పల కాపాడుకుంటామని తెలిపారు.యువత ఆశలు, ఆశయాలకు అనుగుణంగా నాయకత్వం వహించే లక్షణం పవన్ కళ్యాణ్‌లో ఉండటంతో వివిధ పార్టీ ల నాయకులు, యువకులు జనసేన పార్టీ చేరడానికి సరైన వేదికగా నిర్ణయించుకుంటున్నారని తెలిపారు. జన సైనికుడిగా ఆ పార్టీ సిద్ధాంతాలను జనంలోకి తీసుకెళ్లి, తెలంగాణలో రాజేంద్రనగర్ నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని గోదాల భాస్కర్ తెలిపారు. పార్టీలో చేరిన వారిలో ప్రదీప్ కుమార్, కోటిరెడ్డి, మామిడి సుధాకర్, మంగలి మహేష్, పెండ్యాల లక్ష్మణ్, దశరథ్, రమేష్, ప్రసాద్, మహేష్ తదితరులు ఉన్నారు.

# కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యం - పట్నం మహేందర్ రెడ్డి



**మేడ్చల్, జూన్ 24 (జర్నలిస్ట్ ఫైల్) :** రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థిక స్వావలంబన, సాధికారత కోసం ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతోందని, కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని శాసనమండలిలో ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి పేర్కొన్నారు.మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కాప్రా సర్కిల్ కుషాయిగూడ లక్ష్మీ గార్డెన్‌లో నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దయానంద్, కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి, జోనల్ కమిషనర్ రాధికా గుప్తా (ఐఏఎస్)లతో కలిసి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన టీ స్టాళ్లను ప్రారంభించారు.అనంతరం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలలో మహిళా సాధికారతకు అత్యంత ప్రాధాన్యతనిస్తోందని తెలిపారు. మేడ్చల్, మల్కాజిగిరి, ఉప్పల్, ఎల్బీనగర్, సరూర్‌నగర్ ప్రాంతాలకు చెందిన మొత్తం 5,62,421 మంది మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేస్తున్నట్లు వెల్లడించారు.మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నాలుగు నియోజకవర్గాల్లో మహిళలకు పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. రేషన్ కార్డుల పంపిణీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా వంటి కార్యక్రమాల్లో మహిళలకే ప్రాధాన్యత కల్పిస్తున్నామని చెప్పారు.చీరల పంపిణీ లబ్ధిదారుల్లో 2,53,056 మంది స్వయం సహాయక సంఘాలకు చెందిన మహిళలు ఉండగా, సంఘాల్లో లేని మరో 3,13,539 మంది మహిళలకు కూడా ఇందిరమ్మ చీరలు అందజేస్తున్నట్లు వివరించారు.కార్పొరేషన్ పరిధిలోని 26,601 స్వయం సహాయక సంఘాలకు చెందిన 2,66,010 మంది మహిళలకు గత ఏడాది రూ.576 కోట్ల బ్యాంకు లింకేజీ రుణాలు అందించగా, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ.31.53 కోట్ల మేర అదనపు బ్యాంకు రుణాలను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు.అదేవిధంగా, మల్కాజిగిరి కార్పొరేషన్ పరిధిలోని ఏడు ఆర్టీసీ డిపోల ద్వారా గత మూడేళ్లలో 4.15 కోట్ల మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణ సదుపాయాన్ని వినియోగించుకున్నారని, ఇందుకు ప్రభుత్వం రూ.1,015 కోట్ల వ్యయాన్ని భరించిందని వెల్లడించారు.కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు వజ్రేష్ యాదవ్, పరమేశ్వర్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి, అదనపు కమిషనర్ రఘుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఒక్క మాతృమరణం కూడా జరగకుండా చర్యలు తీసుకోవాలి - అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్



**మేడ్చల్, జూన్ 24 (జర్నలిస్ట్ ఫైల్) :**
జిల్లాలో ఇకపై ఒక్క మాతృమరణం కూడా నమోదుకాకుండా వైద్య సిబ్బంది సమన్వయంతో కృషి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ ఆదేశించారు. మాతా–శిశు సంరక్షణ సేవల్లో నిర్లక్ష్యం ప్రదర్శించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.మంగళవారం అదనపు కలెక్టర్ కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో మాతృ మరణాల సమీక్ష సమావేశం (ఎండీఆర్) నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధికి చెందిన అమీనా బేగం, శ్రీరంగవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని సమీనా ఖాతూన్, కుత్బుల్లాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఆలమ్ జహాన్ కేసులను క్షుణ్ణంగా సమీక్షించారు.సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి ఉమా గౌరి ఆయా కేసుల్లో చోటుచేసుకున్న పరిస్థితులను వివరించారు. అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడుతూ గర్భిణులకు సకాలంలో వైద్య సేవలు అందించడం, ప్రమాద సూచనలను ముందుగానే గుర్తించడం, అత్యవసర రిఫరల్ సేవలను మరింత బలోపేతం చేయడం అత్యంత కీలకమని పేర్కొన్నారు.అధిక ప్రమాద గర్భిణులను ముందస్తుగా గుర్తించి ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సహాయకులు, పర్యవేక్షకులు ప్రతిరోజూ అనుసరణ చర్యలు చేపట్టాలని సూచించారు. వైద్యాధికారులు ప్రత్యేక శ్రద్ధతో సంరక్షణ సేవలు అందించడంతో పాటు '102' అంబులెన్స్ సేవలను సమర్థవంతంగా వినియోగించి ప్రతి గర్భిణికి ఆరోగ్య కేంద్రాల్లో నాణ్యమైన సేవలు అందేలా చూడాలని ఆదేశించారు.మాతా–శిశు సంరక్షణ కార్డుల ఆధారంగా గర్భిణుల ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ రక్తహీనత వంటి సమస్యలను ముందుగానే గుర్తించి తక్షణ చికిత్స అందించాలని సూచించారు. పోషకాహారం, సాధారణ ప్రసవాల ప్రాధాన్యత, ఆరోగ్య శాఖ అందిస్తున్న సేవలపై కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించడం ద్వారా మాతృ మరణాలను నివారించవచ్చని తెలిపారు.సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి ఉమా గౌరి, కార్యక్రమ అధికారి గీతా, గైనకాలజిస్టు మాధవీలత, ఉప జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి లావణ్య, డిప్యూటీ డెమో వసంత, జిల్లా సర్వేలెన్స్ అధికారి యాదగిరి, సంబంధిత ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు స్వర్ణలత, ప్రతిభ గాయత్రి, సౌశీల్య, అందుల్ వేణుగోపాల్, ఆరోగ్య విద్యాధికారులు, పర్యవేక్షకులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎల్పిజి డీలర్ల అసోసియన్ తో సమావేశం నిర్వహించిన అడిషనల్ కలెక్టర్





**నిజామాబాద్ జిల్లా, (జర్నలిస్ట్ ఫైల్):** కేంద్ర ప్రభుత్వ పెట్రోలియం,సహజ వాయువు మంత్రిత్వ శాఖ,అలాగే హైదరాబాద్ పౌరసరఫరాల కమిషనర్ ఆదేశాల ప్రకారం జిల్లాలోని ఎల్పీజీ వినియోగదారులందరికీ బయోమెట్రిక్ ఆధార్ అథెంటికేషన్ ప్రక్రియను ఈ నెల 30.06.2026 లోగా వంద శాతం పూర్తి చేయాలని అడిషనల్ కలెక్టర్ కిరణ్ కుమార్ అన్నారు.మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా ఎల్పీజీ డీలర్ల అసోసియేషన్‌తో కలెక్టర్ ఒక ఉన్నత స్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ కింది ముఖ్యమైన ఆదేశాలను జారీ చేశారు.గ్యాస్ సరఫరా నిలిపివేయరాదు: బయోమెట్రిక్ ఆధార్ ప్రక్రియ పూర్తి కాలేదనే కారణంతో ఏ ఒక్క వినియోగదారునికి కూడా డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ల సరఫరాను నిలిపివేయకూడదు.ఈ ప్రక్రియను కొనసాగిస్తూనే,సమాంతరంగా గ్యాస్ సరఫరాను నిరంతరాయంగా అందించాలి.గ్యాస్ డెలివరీ బాయ్స్ వినియోగదారుల ఇంటి వద్దకే సిలిండర్లను సరఫరా చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఇన్వాయిస్ (బిల్లు)లో ఉన్న ధర కంటే ఒక్క రూపాయి కూడా అదనంగా వసూలు చేయకూడదు.అదనపు వసూళ్లపై ఫిర్యాదులు వస్తే సదరు గ్యాస్ ఏజెన్సీ డీలర్లనే బాధ్యులను చేస్తూ ఎస్సెన్షియల్ కమోడిటీస్ యాక్ట్ ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సబ్సిడీ సిలిండర్లు పక్కదారి పట్టకుండా ఉండేందుకు, ప్రతి డెలివరీ సమయంలోనూ వన్–టైమ్ పాస్‌వర్డ్ (ఓటిపి),ఆధారిత డెలివరీ విధానాన్ని (డీఎసి)ఖచ్చితంగా అమలు చేయాలని డీలర్లను ఆదేశించారు.జిల్లాలోని గ్యాస్ వినియోగదారులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, డీలర్లు తమ కార్యాలయాల్లో గడువు తేదీలు,ఫిర్యాదుల నంబర్లను స్పష్టంగా ప్రదర్శించాలని అడిషనల్ కలెక్టర్ ఈ సందర్భంగా ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా సరఫరా అధికారి (డి.ఎస్.ఓ),జిల్లా సహాయ సరఫరా అధికారి (ఏసీఎస్ఓ),ఎల్పీజీ డీలర్ల సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విత్తనమే అధిక దిగుబడికి అడుగు

## - తిమ్మాపూర్ రైతు వేదికలో విత్తన మేళా ప్రారంభం



**కొత్తూరు, జూన్ 24 :** కొత్తూరు మున్సిపాలిటీ లోని తిమ్మాపూర్ రైతు వేదికలో ఈరోజు విత్తన మేళా కార్యక్రమాన్ని మక్తగూడ సర్పంచ్ బోకుల శ్రీరాములు,మండల వ్యవసాయ అధికారి శ్రీ గోపాల్ ప్రారంభించారు.ఈ సందర్భంగా రైతులకు వరి సన్న రకాలైన RNR–15048 (తెలంగాణ సోనా), KNM–1638, HMT సోనా, WGL–44, KNM–7715, BPT–5204 తదితర విత్తనాలతో పాటు మొక్కజొన్న, జొన్న, పప్పు ధాన్యాలు, నూనె గింజలు, కూరగాయల విత్తనాలు, నానో యూరియా, నానో డీఏపీ ఎరువులను ప్రదర్శించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..అధికారులు రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందుబాటులో ఉండే విధంగా జూన్ 23 నుండి 30 వరకు రైతు వేదికల ద్వారా విత్తనాల పంపిణీ చేపడుతోందని తెలిపారు. రైతులు వ్యవసాయ అధికారుల సలహాలు తీసుకొని అధిక దిగుబడి నిచ్చే రకాలను ఎంపిక చేసుకొని ప్రభుత్వ కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మక్తగూడ సర్పంచ్ బోకుల శ్రీరాములు, సుమిత్ర మల్లారెడ్డి,మాజీ సర్పంచ్ శ్రీ మైసగల్ల శ్రీరాములు, శ్రీ గోనెల ఆంజనేయులు, మండల వ్యవసాయ అధికారి శ్రీ గోపాల్,వ్యవసాయ విస్తరణ అధికారులు సమీన,నిఖిల్, డీలర్లు,గ్రామస్తులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక ఓటరు జాబితా సవరణపై రాజకీయ పార్టీలతో సమీక్ష



**మల్కాజిగిరి,(జర్నలిస్ట్ ఫైల్):** మల్కాజిగిరి జోనల్ కమిషనర్ కార్యాలయంలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమానికి సంబంధించి వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమ అమలు, ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో చేపట్టాల్సిన చర్యలు, నిర్ణీత గడువులో పనుల పూర్తి, ప్రజల్లో అవగాహన కల్పించడం వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు.ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులు సూచించారు. సంబంధిత శాఖల మధ్య సమన్వయం పెంపొందించి కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు.సమావేశంలో డిప్యూటీ కమిషనర్లు జకియా సుల్తానా, బోగీశ్వరులు, సహాయ మున్సిపల్ కమిషనర్లు అజయ్, బి. దయానంద్, ఎం. జగదీశ్వర్ రెడ్డి, పి. నరసింహ రెడ్డి, ఎన్. యాదగిరి, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# టాక్సీ డ్రైవర్ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వార్షికోత్సవం




**షాద్‌నగర్ (జర్నలిస్ట్ ఫైల్) :** తెలంగాణ టాక్సీ డ్రైవర్ మరియు ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శంషాబాద్ లో మొదటి వార్షికోత్సవం ఘనంగా జరిగింది .ఈ వార్షికోత్సవానికి దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల, పట్టణాల్లో ఉన్న సౌత్ ఇండియా టాక్సీ డ్రైవర్స్ అసోసియేషన్ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. పుదుచ్చేరి తమిళనాడు కర్ణాటక గోవా,తెలంగాణ కేరళ ఆంధ్ర ప్రదేశ్ తదితర రాష్ట్రాలకు చెందిన వందలాది ముంది డ్రైవర్లు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈసందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు శివ ప్రసాద్ మాట్లాడుతూ ప్రస్తుతం టాక్సీ డ్రైవర్ల మధ్య వైట్ నెంబరు ప్లేట్ల పంచాయితీ ఎక్కువగా ఉందని కర్ణాటక తమిళనాడు రాష్ట్రాలకు చెందిన కారు వైట్ ప్లేట్ల వాహనాలతో ఎక్కువగా నష్టం జరుగుతుందని అందుకే 6 రాష్ట్రాల వారిని ఈ సమావేశానికి పిలిపించి తెలంగాణ టాక్సీ డ్రైవర్ ్స అసోసియేషన్ (టి డి టిడిపి)ఆ సమస్యను పరిష్కరించేదిశ లో చర్చలుజరుపుతున్నామన్నారు. తమకు ప్రభుత్వం నుంచి ట్యాక్సీలు తక్కువ కావాలని కోరుతున్నామన్నారు తెలంగాణ స్టేట్ నుంచి తమిళనాడుకు వెళ్తే స్టాంపు వేసుకొని పంపించి వేస్తున్నారు. అదే తెలంగాణ స్టేట్ నుంచి ఆంధ్రప్రదేశ్ కీ వెళ్తే 3,500 టాక్సులు వసూలు చేస్తున్నారని ఇదెక్కడి అన్యాయమని ఆయన ప్రశ్నించారు ఆంధ్రప్రదేశ్ నుంచి ఇతర రాష్ట్రాలకు వెళ్తే ఒక న్యాయం అదే తెలంగాణ నుంచి ఇతర రాష్ట్రాలకు వెళ్తే టాక్స్ ఎందుకు వేస్తున్నారు ఎక్కడ న్యాయమని ఆయన ధ్వజమెత్తా రు. అనంతరం అసోసియేషన్ ఉపాధ్యక్షుడు మహేష్ మాట్లాడుతూ ప్రభుత్వం టాక్సీ డ్రైవర్ సహకరించి యాక్షన్ తగ్గించాలని ఇద్దరు సర్టిఫికెట్లు కూడా తొందరగా అందించాలని చెప్పారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో టాక్సీ డ్రైవర్లకు సంబంధించిన ధరలు తగ్గించాలని కోరారు. తెలంగాణ ప్రభుత్వం కల్పించాలని అందుకోసం ఉచితంగా ఇన్సూరెన్స్ చేయించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు తెలంగాణ నుంచి ఎక్కువమంది టాక్సీ డ్రైవర్ తమిళనాడు కేరళ కర్ణాటక గతంలోని రాష్ట్రాల్లో ప్రయాణిస్తే డ్రైవర్లు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొనే ఇవ్వాలని ఒకవేళ టార్చి చెడిపోతే ఆ వాహనాన్ని బాగు చేయించి వెలిగి తీసుకురావడానికి కనీసం ప్రారంభోజులు పట్టేదని ఇప్పుడు అసోసియేషన్ ఏర్పాటు చేయడం వల్ల అసోసియేషన్ సభ్యులకు సమాచారం పెడితే కొన్ని గంటల యోధుల్లోనే ఆ వాహనాన్ని బాగు చేయించి ఎంతో సహకరిస్తున్నారని అందువల్ల ఎంతో మేలు జరుగుతుందన్నారు అలాగే ప్రభుత్వం కూడా సహకరించి వారి వారి పిల్లలకు ఉచిత విద్య అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు శివప్రసాద్ ప్రధాన కార్యదర్శి నరసింహా చారి కోఆర్డినేటర్ ఎం శ్రీకాంత్ బి మహేందర్ శ్రీ ప్రశాంత్ కోశాధికారి ప్రశాంత్ గౌడ్ ఉపఅధ్యక్షులునాగుల మహేష్ రమేష్ రణధీ ర్ కిరణ్ కుమార్ సంతోష క విజయ్ రవి మహేష్ బాలరాజు సంతోష్ మహేందర్ శ్రీకాంత్ బి మహేందర్ పాలమాకుల విజయ్ తదితరులు పాల్గొన్నారు

# మొబైల్ హ్యాకింగ్‌తో రూ.1.18 లక్షల సైబర్ మోసం

**కొత్తూరు, (జర్నలిస్ట్ ఫైల్) :** కొత్తూరు పట్టణానికి చెందిన ఓ ప్రైవేట్ ఉద్యోగి మొబైల్ ఫోన్ హ్యాకింగ్‌కు గురై రూ.1.18 లక్షలు సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయిన ఘటన వెలుగులోకి వచ్చింది పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కొత్తూరు పట్టణంలోని కృష్ణవేణి స్కూల్ సమీపంలో నివాసం ఉంటున్న శ్రీ యతేందర్ కుమార్ (39) నందిగామలోని ఓ ప్రైవేట్ కంపెనీలో కార్మికుడిగా పనిచేస్తున్నారు ఆయన ఫిర్యాదు మేరకు ఈ నెల 8వ తేదీన సాయంత్రం తన భార్యతో ఫోన్‌లో మాట్లాడుతున్న సమయంలో తన మోటరోలా మొబైల్ ఫోన్ అకస్మాత్తుగా సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ జరుగుతున్నట్లుగా బ్లాక్ అయింది దీంతో తన మొబైల్ ఫోన్ హ్యాక్ చేయబడిందని అనుమానం వ్యక్తం చేశారు అనంతరం తనకు తెలియకుండా మరియు తన అనుమతి లేకుండానే సిటీ యూనియన్ బ్యాంక్ రాణిగంజ్ బ్రాంచ్‌లోని తన ఖాతా నుంచి గుర్తు తెలియని వ్యక్తులు అనధికారిక ఆన్‌లైన్ లావాదేవీల ద్వారా మొత్తం రూ.1,18,000లను బదిలీ చేసినట్లు గుర్తించారు ఈ విషయాన్ని 9వ తేదీన గుర్తించిన బాధితుడు వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్ 1930కు ఫోన్ చేసి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు తన బ్యాంకు ఖాతాల నుంచి మోసపూరితంగా డబ్బులు బదిలీ చేసిన గుర్తు తెలియని వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు

## పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం చేయండి : డాక్టర్ విజయలక్ష్మి పిలుపు



**తెనాలి(జర్నలిస్ట్ ఫైల్):** ఈ నెల 28 వ తేది జరిగే జాతీయ పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు స్థానిక మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన చీ×ణ రీఓరియంటేషన్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా. కె. విజయలక్ష్మి, ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పల్స్ పోలియో కార్యక్రమంలో ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయాలని, క్షేత్రస్థాయిలో సమగ్ర ప్రణాళికతో పని చేసి 100 శాతం లక్ష్యాన్ని సాధించాలని ఆమె పేర్కొన్నారు. అదేవిధంగా వ్యాక్సిన్ నిర్వహణ, బూత్ నిర్వహణ, ఇంటింటి సందర్శనలు, పర్యవేక్షణ తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆమె అధికారులను ఆదేశించారు. పట్టణం లో మొత్తం 5 సం లోపు పిల్లలు 11632 మంది, పల్స్ పోలియో బూత్స్ 57, బస్టాండ్, రైల్వే స్టేషన్ లో 4 బూత్స్, మొబైల్ టీమ్స్ 3 ఏర్పాటు చేయనున్నట్లు ఆమె తెలియజేశారు.

జిల్లాలో పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఆరోగ్య కార్యకర్త బాధ్యతాయుతంగా పనిచేసి జాతీయ పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డాక్టర్ విజయలక్ష్మి పిలుపునిచ్చారు. కార్యక్రమంలోజిల్లా రోగనిరోధక టీకాల అధికారి డాక్టర్ ఎ. శ్రావణ్ బాబు, ఉప జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డాక్టర్ ఈ. అన్నపూర్ణ, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డా. ఎం. యేసుబాబు, అలాగే తెనాలి పట్టణంలోని అన్ని అర్బన్ హెల్త్ సెంటర్ల వైద్య అధికారులు, సిబ్బంది, వ్యాక్సినేటర్లు మరియు రూట్ సూపర్వైజర్లు హాజరయ్యారు ఉప జిల్లా వైద్య ఆరోగ్య శాఖధికారి డాక్టర్ అన్నపూర్ణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గాంధేయవాది, సేవ మూర్తి వజ్రాల ఇకలేరు..!



**తెనాలి(జర్నలిస్ట్ ఫైల్):** మానవసేవే మాధవసేవే లక్ష్యంగా, మానవతావాది, గాంధయ వారి మహాత్మా గాంధీ సేవ శాంతి ఆశ్రమం నిర్వాహకులు వజ్రాల రామలింగాచారి గత కొన్ని రోజులుగా శ్వాసకోశ సంబంధిత సమస్యలతో బాధపడుతున్న ఆయన విజయవాడ మణిపాల్ హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్నారు. శ్వాన కోశ సంబంధితవ్యాధులతో వ్యాధులతో బాధపడుతున్న రామలింగాచారితుది శ్వాస విడిచారు. ఆయన ఇక లేరన్న విషయాన్ని కుటుంబ సభ్యులు, గాంధీయవాదులు, పలువురు ప్రముఖులు, బందు మిత్రులు జీర్ణించుకోలేక పోతున్నారు. అదేవిధంగా పట్నంలోని పలువురు ప్రముఖులు, శ్రేయోభిలాషులు సంతాపాన్ని తెలియజేశారు.


## ఇవియం గోడౌన్లను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో(జర్నలిస్ట్ ఫైల్):** త్రైమాసిక తనిఖీలో భాగంగా జిల్లా కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో ఉన్న ఇ.వి.యం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ సి.యం.సాయి కాంత్ వర్మ బుధవారం తనిఖీ చేశారు. సీసీటీవీ ల పనితీరు , అగ్నిమాపక పరికారాలను , రికార్డులను, గార్డ్ రూంల పరిస్థితి, ఇన్వర్టర్ స్థితి క్షుణ్ణంగా పరిశీలించి గోడౌన్ నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఇవియం ల భద్రతా విషయంలో అన్ని చర్యలు పకడ్బందీగా చేపట్టాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె. ఖాజావలి, రెవిన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాస రావు, విపత్తుల నిర్వహణ, అగ్నిమాపక శాఖ అధికారి కృష్ణా రెడ్డి, సమాచార పౌర సంబంధాల శాఖ తరపున జె.శ్యాం కుమార్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు మల్లీశ్వరి, గుంటూరు పశ్చిమ మండల తహసీల్దార్ కిరణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి గంధం సుధీర్ , బిజెపి పార్టీ తరపున వై.వి.సుబ్బారావు, జనసేన పార్టీ తరపున త్రీనాథ్ , వైసీపీ పార్టీ తరపున ప్రేమ్ కుమార్, బీఎస్పీపార్టీ తరపున చిరతనగండ్ల వాసు, అమ్ ఆద్మీ పార్టీ తరపున డా. సేవా కుమార్ , ఆర్ అండ్ బి డిప్యూటీ ఇ.ఇ, ఆర్ అండ్ బి ఇ.ఇ (ఎలక్ట్రికల్ ) తదితరులు పాల్గొన్నారు.

## కాపులకు ఏం చేశారు? అంబటి, పేర్ని నాని సమాధానం చెప్పాలి : టిడిపి కాపు నేతలు



**తెనాలి(జర్నలిస్ట్ ఫైల్):** కృష్ణలంక రౌడీ షీటర్ హత్య కేసు విషయాన్ని కులాలకు ముడిపెట్టి రాజకీయం చేయడం ఎంతవరకు సమంజసమని తెలుగుదేశం పార్టీ కాపు నేతలు పేర్కొన్నారు. తెనాలి నియోజవర్గ తెలుగుదేశం పార్టీ కార్యంలో కాపు నేతలు ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ కృష్ణలంక సాయి కృష్ణ హత్య కేసు విషయాన్ని కూటమి ప్రభుత్వానికి, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి అంటకడుతం హేయమైన చర్య అని వారు అన్నారు.

రౌడీ షీటర్ సాయి కృష్ణ పై ఎప్పుడు వరకు 23 కేసులు ఉన్నాయని ఇతను వైసిపి పార్టీకి చెందిన వ్యక్తి అని ఇతని హత్యకేసుని కులాలకు మతాలకు ముడి పెట్టడం సరికాదని వారు తెలియజేశారు. గత వైసిపి పాలనలో వున్నా కాపు నేతలు కాపులకు జరిగిన అన్యాయంపై ఎందుకు ప్రశ్నించలేదని వారు విమర్శించారు.

వైసిపి కాపు నేతలు మాట్లాడే సమయంలో ఆలోచించి మాట్లాడాలని తెలుగుదేశం పార్టీ కాపు నేతలు కోరారు. సమావేశంలో కాపు నేతలు మాదాల కోటేశ్వరరావు, అక్కిశెట్టి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# రెండేళ్లలో స్వర్ణాంధ్రకు పునాదులు : మాజీ మంత్రి ఆనందబాబు, ఎమ్మెల్యే నసీర్

- రాష్ట్ర భవితకు దిశ, దశ కల్పించాం
- అన్ని విభాగాలను బలోపేతం చేసాం
- పారిశ్రామిక విప్లవాన్ని తీసుకొచ్చాం
- గుంటూరు తూర్పు నియోజకవర్గం రూపురేఖలు మారుస్తున్నాం
- సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో బంగారు భవిత వైపు అడుగులు
- గుంటూరు తూర్పు నియోజకవర్గం రెండేళ్ల పాలన సభ విజయవంతం



**గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్):** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కేవలం రెండేళ్ల కాలంలోనే ఆంధ్రప్రదేశ్ దిశదశ మారిందని వేమూరు శాసనసభ్యులు , మాజీ మంత్రి నక్కా ఆనందబాబు అన్నారు. గుంటూరు తూర్పు నియోజకవర్గం రెండేళ్ల పాలనపై విజయోత్సవ కార్యక్రమాన్ని బుధవారం స్థానిక పెదకాకాని రోడ్డులోని ఏఎస్ కన్వెన్షన్ హాల్లో ఎమ్మెల్యే నసీర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే నసీర్ అధ్యక్షత వహించగా ఆనందబాబు మాట్లాడుతూ గత వైసీపీ పాలనలో రాష్ట్రం అధోగతి పాలైందని విమర్శించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కేవలం రెండేళ్ల కాలంలోనే రాష్ట్రాన్ని పురోగతి వైపు నడిపించారని తెలిపారు. ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ వెనుకబడిన ప్రాంతంగా ఉన్న గుంటూరు తూర్పు నియోజకవర్గాన్ని ప్రగతి పథంలోకి తీసుకొచ్చామని చెప్పడానికి గర్వపడుతున్నామన్నారు. విద్యా, వైద్య రంగాలకు ప్రథమ ప్రాధాన్యతనిస్తూ గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి మహర్దశ తీసుకొచ్చామని తెలిపారు. దాతలు, ప్రభుత్వ సాయంతో 100 కోట్ల రూపాయలతో మాతా శిశు బ్లాక్ నిర్మాణం పూర్తి చేశామన్నారు. అవుట్ పేషెంట్ కోసం 17 కేంద్రాల ద్వారా ప్రతి రోజు 3 వేల మందికి సేవలు అందిస్తున్నట్లు చెప్పారు. రూ. 10 కోట్లతో మిలీనియం బ్లాక్ నిర్మించామని తెలిపారు. నాట్కోసహకారంతో క్యాన్సర్ రోగుల కోసం పెట్ స్కాన్ అతి తక్కువ ధరకి అందిస్తున్నట్లు చెప్పారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో ఇప్పటి వరకు సుమారు 1500 మంది లబ్ధిదారులకు రూ. 12 కోట్ల విలువైన సీఎంఆర్ఎఫ్ నిధులు అందించామన్నారు. రూ. 3 కోట్లతో బీసీ సంక్షేమ వసతి గృహాన్ని పూర్తి చేశామని, అంజుమన్ పాఠశాలలో ఎన్ సీసీ ఏర్పాటు చేశామని తెలిపారు. కేంద్రమంత్రి తమసాని సహకారంతో 26 లక్షలతో ప్రత్యేక భవనం నిర్మిస్తున్నామన్నారు. దీంతోపాటు స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ద్వారా మహిళల ఆర్థిక అభివృద్ధి అండగా నిలుస్తున్నామని తెలిపారు. సుమారు 400 మంది విద్యార్థులకు ఉచిత భోజన వసతి, పాఠ్య పుస్తకాల అందిస్తున్నామని తెలిపారు. గుంటూరు నగరాన్ని ముంచెత్తుతున్న వర్షపు నీటి ముప్పు నుంచి కాపాడేందుకు మొండిగేటు వద్ద రూ. 8 కోట్లతో వెంట్ నిర్మాణం చేపట్టామని తెలిపారు. ఇది కూటమి ప్రభుత్వ ఘనతకు నిదర్శనమని స్పష్టం చేశారు.

గుంటూరు కార్పొరేషన్ పరిధిలో డ్రెయినేజీలు, సీసీ రోడ్లు వాటర్ వర్క్స్, ఎలక్ట్రికల్ వర్క్స్ వంటి పనులకు 100 కోట్ల రూపాయలు కేటాయించినట్లు తెలిపారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అమరావతి, పోలవరం నిర్మాణానికి ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. గతంలో రాష్ట్రానికి రాజధాని ఎక్కడో తెలియని పరిస్థితి ఉండేదన్నారు. ఇప్పుడు ప్రపంచ స్థాయి రాజధాని నిర్మాణానికి పునాదులు పడ్డాయని చెప్పారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రత్యేక చొరవతో రాష్ట్రానికి పారిశ్రామిక విప్లవం వచ్చిందని, యువత భవితకు బంగారు భవిష్యత్తు రాబోతుందని స్పష్టం చేశారు. తెలుగుదేశం పార్టీ గుంటూరు జిల్లా అధ్యక్షుడు పిల్లి మాణిక్యాలరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు విజనరీ స్ఫూర్తితో ఎమ్మెల్యే నసీర్ గుంటూరు తూర్పు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు మాట్లాడుతూ నియోజకవర్గ పరిస్థితులపై పూర్తి అవగాహన ఉన్న నాయకుడు ఎమ్మెల్యేగా ఎన్నికైతే అభివృద్ధి ఎలా ఉంటుందో నసీర్ చేసి చూపుతున్నారని అన్నారు. బిజెపి జిల్లా అధ్యక్షుడు తిరుపతిరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్ర అభివృద్ధి ముందుకు వెళుతుందని చెప్పారు. కార్యక్రమంలో డేగల ప్రబవాకర్, మద్దిరాల మ్యాని, దాసరి రాజా మాస్టర్, ఆనంద్ సాగర్, జయప్రకాష్ సజీల, టీ పద్మావతి, జాగర్లమూడి శ్రీనివాస్, ఎల్లావుల అశోక్, పఠాన్ జమీర్, గోళ్ల ప్రభాకర్, మహంకాళి నరసింహా రావు, కొనకళ్ల సత్యం, ఎస్ ఎం నిజాం, ఎస్ఎస్పీ జాదా, జీ దయారత్నం, కుమార్ గౌడ్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## కూటమి సుపరిపాలనతో అభివృద్ధి పథంలో ఆంధ్రప్రదేశ్ : ఎమ్మెల్యే గళ్ళా మాధవి



**గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్):** రాష్ట్రంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం రెండేళ్ల సుపరిపాలన పూర్తి చేసుకున్న సందర్భంగా గుంటూరు పశ్చిమ నియోజకవర్గ విజయోత్సవ సభను శ్రీనివాసరావుపేటలోని టీడీపీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గళ్ళా మాధవితో పాటు ఏపీ ఇండస్ట్రియల్ కార్పొరేషన్ చైర్మన్ డేగల ప్రభాకర్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి తాళ్ల వెంకటేష్, జనసేన, బీజేపీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన టీడీపీ కార్యకర్త షేక్ సాంబయ్య కుటుంబానికి కార్యకర్తల సంక్షేమ నిధి నుంచి మంజూరైన రూ. 5 లక్షల చెక్కును ఎమ్మెల్యే గళ్ళా మాధవి వారి భార్య షేక్ శిరీషకు అందజేశారు. అలాగే నియోజకవర్గంలో రెండేళ్లుగా చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై రూపొందించిన లఘు చిత్రాన్ని ప్రదర్శించారు.

ఈ సందర్భంగా గళ్ళా మాధవి మాట్లాడుతూ ప్రజల ఆకాంక్షలు, గత ప్రభుత్వ పాలనపై నెలకొన్న వ్యతిరేకత కారణంగానే ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చిందన్నారు. తెలుగుదేశం పార్టీ, జనసేన, బీజేపీ కలిసి రాష్ట్ర పునర్నిర్మాణానికి కృషి చేస్తున్నాయని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంతో పాటు ప్రధాని నరేంద్ర మోదీ సహకారంతో రాష్ట్రం అభివృద్ధి పథంలో వేగంగా ముందుకు సాగుతోందని తెలిపారు. పెట్టుబడుల ఆకర్షణ, ఉపాధి కల్పన, మౌలిక సదుపాయాల అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో ప్రభుత్వం గణనీయమైన పురోగతి సాధించిందని చెప్పారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో ప్రజల సహకారంతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టగలిగామని పేర్కొన్న ఎమ్మెల్యే, రాష్ట్రప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించేందుకు త్వరలో ఇంటింటికీ ప్రచార కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, ప్రతి ఇంటిని సంప్రదించి ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో కార్యకర్తలు చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర అభివృద్ధి, స్వర్ణాంధ్ర లక్ష్య సాధనలో ప్రతి కార్యకర్త భాగస్వామి కావాలని కోరారు.

## ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియపై సమీక్ష




- ఎస్ఐఆర్ పురోగతిపై సమీక్ష నిర్వహించిన డిప్యూటీ ఎన్నికల కమిషనర్ భాను ప్రకాష్

**ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో(జర్నలిస్ట్ ఫైల్):** గుంటూరు జిల్లాలో ప్రారంభమైన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమం పురోగతి, అమలు విధి విధానాలపై భారత ఎన్నికల సంఘం డిప్యూటీ ఎన్నికల కమిషనర్ భాను ప్రకాష్ ఏటూరు బుధవారం జిల్లా కలెక్టరేట్‌లోని విసీ హాల్‌లో జిల్లా కలెక్టర్ సి యం. సాయికాంత్ వర్మ తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు.

తొలుత జిల్లా కలెక్టరేట్ కు విచ్చేసిన భారత ఎన్నికల సంఘం డిప్యూటీ ఎన్నికల కమిషనర్ భాను ప్రకాష్ ఏటూరు, ఇతర అధికారులకు జిల్లా కలెక్టర్ సి యం. సాయికాంత్ వర్మ మర్యాద పూర్వక స్వాగతం పలికారు.

ఈ సందర్భంగా జిల్లాలో ఎస్ఐఆర్ కార్యక్రమం అమలు తీరు, ఓటరు జాబితాల సవరణ ప్రక్రియ, బూత్ స్థాయి అధికారుల పనితీరు, ప్రజలకు అవగాహన కల్పించే చర్యలు తదితర అంశాలపై సమగ్రంగా చర్చించారు. కార్యక్రమాన్ని పారదర్శకంగా, ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా సమర్థవంతంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు.

అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో పేర్లు నమోదు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని, ప్రజలకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని డిప్యూటీ ఎన్నికల కమిషనర్ సూచించారు. ప్రతి వారం రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించాలని సూచించారు.

బూత్ స్థాయి అధికారి తో "బుక్ ఎ కాల్" వ్యవస్థ ద్వారా ఓటర్ల కు వచ్చే సందేహాలను నివృత్తి చేయడం గురించి విచారిస్తూ, ఓటర్ల ప్రతి సమస్య పరిష్కారానికి కృషి చేయాలన్నారు. అదేవిధంగా ప్రత్యేక హెల్ప్ డెస్క్ ద్వారా ఓటరు జాబితా సవరణలు, కొత్తగా ఓటరు నమోదు, వివరాల మార్పులు, ఇతర సందేహాలకు సంబంధించిన సమాచారం అందించాలని సూచించారు.

ఈ సమీక్ష సమావేశంలో భారత ఎన్నికలు సంఘం ఇతర అధికారులు, డి ఆర్ ఓ ఖాజావలి, జిల్లా లోని ఈ ఆర్ ఓ లు, ఎ ఈ ఆర్ ఓ లు, బి ఎల్ ఓ లు ఎన్నికల విభాగానికి చెందిన అధికారులు పాల్గొన్నారు.

# విద్యాసంస్థల పరిసరాల్లో పోలీసుల ప్రత్యేక తనిఖీలు

- జిల్లావ్యాప్తంగా 677 ట్రాఫిక్ ఉల్లంఘన కేసులు నమోదు




**గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్):** విద్యాసంస్థల పరిసర ప్రాంతాల్లో భద్రతా ప్రమాణాల పెంపు, విద్యార్థుల్లో రహదారి భద్రతపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా గుంటూరు జిల్లా పోలీసులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశాల మేరకు మంగళవారం సాయంత్రం 4.30 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ఉన్న పాఠశాలలు, కళాశాలలు, వాటి పరిసర ప్రాంతాల్లో ఈ తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడిపిన 204 మంది, మైనర్ డ్రైవింగ్‌కు 15 మంది, ఓవర్ స్పీడ్‌కు 40 మంది, ట్రిపుల్ రైడింగ్‌కు 43 మంది, రాంగ్ సైడ్ డ్రైవింగ్‌కు 19 మంది, డ్రంక్ అండ్ డ్రైవింగ్‌కు 6 మంది సహా మొత్తం 677 ట్రాఫిక్ ఉల్లంఘన కేసులు నమోదు చేసి రూ. 3.84 లక్షల జరిమానాలు విధించారు.

ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా స్టేషన్ హౌస్ ఆఫీసర్లు, సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్ సిబ్బంది విద్యార్థుల భద్రత, ట్రాఫిక్ క్రమశిక్షణ, మహిళల రక్షణ, ప్రజా శాంతిభద్రతలపై దృష్టి సారించారు. మైనర్లు వాహనాలు నడపకుండా తనిఖీలు నిర్వహించి నిబంధనలు ఉల్లంఘించిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ ఇచ్చారు. ఈవ్‌టీజింగ్, విద్యార్థినులను వేధించడం వంటి చర్యలను అరికట్టేందుకు విద్యాసంస్థల పరిసరాల్లో నిఘా పెంచి అనుమానాస్పద వ్యక్తులను గుర్తించి హెచ్చరించారు. అలాగే అనుమతి లేని హారన్లు, అధిక శబ్దం చేసే సైరన్లు అమర్చిన వాహనాలపై చర్యలు తీసుకున్నారు.

జిల్లాలో ఎనిమిది ప్రాంతాల్లో నిర్వహించిన అవగాహన కార్యక్రమాల్లో 65 మంది డ్రైవర్లు, 120 మంది విద్యార్థులు, 105 మంది సాధారణ ప్రజలు పాల్గొన్నారు. స్నేక్ డ్రైవింగ్, ర్యాష్ డ్రైవింగ్, నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం వంటి ప్రమాదకర చర్యలపై ప్రత్యేక నిఘా ఉంచినట్లు పోలీసులు తెలిపారు.

విద్యార్థులు, యువత, తల్లిదండ్రులు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, మైనర్లకు వాహనాలు ఇవ్వకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. విద్యాసంస్థల పరిసర ప్రాంతాల్లో సురక్షిత వాతావరణం కల్పించేందుకు ఇటువంటి ప్రత్యేక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని జిల్లా పోలీసులు వెల్లడించారు.

## బీసీలు రాజకీయ శక్తిగా ఎదగాలి



**తెనాలి(జర్నలిస్ట్ ఫైల్):** పట్టణంలోని స్థానిక ఎన్జీవో కళ్యాణ మండపంలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. సమావేశానికి బీసీ సంక్షేమ సంఘం తెనాలి నియోజవర్గ అధ్యక్షులు జొన్నల వెంకటేశ్వర మాట్లాడుతూ నియోజవర్గాల కమిటీలతో పాటు , అన్ని స్థాయి కమిటీలను త్వరలో ఏర్పాటు చేసి బీసీల ఐక్యతను వారి యొక్క సంక్షేమాన్ని, అభివృద్ధి బలపతాన్ని చేయాలని ఆయన అన్నారు.

భవిష్యత్తులో బీసీలన్నివర్గాల వారిని చైతన్య పరిస్థితి, బీసీల యొక్కహక్కులను సాధించుకునే విధంగా సంఘాలు కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ముందుగా బీసీ సంక్షేమ సంఘం కార్యదర్శినిగా సాయి కృష్ణ నియమించి నియమక పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం నాయకులు పారేపల్లి మహేష్, కొల్లూరి హనుమంతరావు, బట్టు ధనంజయ తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల నిర్మూలనకు యువత ముందుకు రావాలి




- మంగళగిరిలో అవగాహన ర్యాలీ, ప్రచార రథానికి విశేష స్పందన

**మంగళగిరి(జర్నలిస్ట్ ఫైల్):** అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక వారోత్సవాల సందర్భంగా డాన్ బోస్కో నవజీవన్ బాల భవన్ ఆధ్వర్యంలో బుధవారం మంగళగిరి మండలం ఆత్మకూరులోని నిర్మలా ఫార్మసీ కళాశాలలో మాదక ద్రవ్యాల నివారణపై అవగాహన కార్యక్రమం, ప్రచార రథం, విద్యార్థుల ర్యాలీ నిర్వహించారు. కళాశాల ప్రాంగణం నుంచి సాయిబాబా టెంపుల్ జంక్షన్ వరకు సాగిన ర్యాలీలో విద్యార్థులు, అధ్యాపకులు, అధికారులు పాల్గొని డ్రగ్స్ దుష్పరిణామాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డీఎస్పీ టి. త్రినాధరావు మాట్లాడుతూ యువత దేశ భవిష్యత్తుకు వెన్నెముకలాంటివారని, మాదక ద్రవ్యాలు వారి జీవితాలను నాశనం చేసే ప్రమాదకర సామాజిక వ్యాధిగా మారాయని అన్నారు. డ్రగ్స్ అక్రమ రవాణా లేదా వినియోగంపై సమాచారం తెలిసిన వెంటనే 1972 టోల్ ఫ్రీ నంబర్‌కు తెలియజేయాలని సూచిస్తూ, మాదక ద్రవ్యాల రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

గుంటూరు జిల్లా వృద్ధులు, వికలాంగులు, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఎన్. వెంకట రమణప్ప మాట్లాడుతూ యువతను డ్రగ్స్ బారిన పడకుండా కాపాడడం సమాజం మొత్తం బాధ్యత అని అన్నారు. నవజీవన్ బాలభవన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఫా. జోసెఫ్ తంబి యువత తమ లక్ష్యాలను సాధించాలంటే మాదక ద్రవ్యాలకు పూర్తిగా దూరంగా ఉండాలని సూచించగా, సిస్టర్ జి. నిర్మల జ్యోతి, డా. బి. పాముల రెడ్డి విద్యార్థులు విలువలు, క్రమశిక్షణతో సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. అనంతరం అతిథులు గ్రీన్ జెండా ఊపి ప్రచార రథం, ర్యాలీని ప్రారంభించారు. "డ్రగ్స్‌కు నో చెప్పండి – జీవితానికి యెస్ చెప్పండి", "ఆరోగ్యకర యువత – అభివృద్ధి చెందిన భారతం", "డ్రగ్స్ రహిత సమాజమే మన లక్ష్యం" వంటి నినాదాలతో విద్యార్థులు ప్రజల్లో చైతన్యం కల్పించారు.

కార్యక్రమంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ అధికారులు, అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ ప్రతినిధులు, నవజీవన్ సంస్థ సిబ్బంది, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

INK OF TRUTH
జర్నలిస్ట్ ఫైల్
తెలుగు దినపత్రిక
జర్నలిస్ట్ ఫైల్ దినపత్రిక చందాదారులుగా చేరాలని అనుకుంటున్నారా? అయితే ఈ నెంబర్‌కు ఫోన్ చేయండి
సర్క్యులేషన్ మేనేజర్
76 61 80 59 68

## సీఎం చంద్రబాబుకు ఉద్యోగ సంఘాల ధన్యవాదాలు



**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** కేబినెట్ సమావేశంలో ఉద్యోగులకు మేలు చేసేలా తీసుకున్న నిర్ణయాలపై ఉద్యోగ సంఘాలు నేతలు ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వ రంగ సంస్థలు, సొసైటీల్లో ఉద్యోగ విరమణ వయస్సు 60 నుంచి 62కు పెంపు, 2004 సెప్టెంబర్ కు ముందు నోటిఫికేషన్లతో నియామకమైన ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కేబినెట్ నిర్ణయించింది. ఈ మేరకు వివిధ ఉద్యోగ సంఘాలకు చెందిన ప్రతినిధులు సీఎం చంద్రబాబును కలిసి కృతజ్ఞతలు తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేలా తీసుకున్న వివిధ నిర్ణయాలతో తాము ఊరట పొందుతున్నామని ఉద్యోగ సంఘ నేతలు సీఎంకు వివరించారు. సుదీర్ఘ కాలంగా పెండింగులో ఉన్న వివిధ సమస్యల పరిష్కారంతో ఉద్యోగులకు, ఉద్యోగుల కుటుంబాలకు ఎంతో లబ్ది కలుగుతోందని వెల్లడించారు. రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ ప్రభుత్వం ఉద్యోగుల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను ఎప్పటికీ మరువలేమన్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం ప్రజల కోసం ఉద్యోగులు పని చేయాలని సీఎం ఉద్యోగ సంఘాల నేతలకు సూచించారు. ఉద్యోగ సంఘాలన్నీ కలిసి కట్టుగా రాష్ట్రాభివృద్ధికి కృషి చేయాలని ముఖ్యమంత్రి చెప్పారు. ఏపీఎన్జీఓ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు విద్యాసాగర్, ప్రసాద్, ఏపీ సచివాలయ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు రామకృష్ణ, నాపా ప్రసాద్ సహా సీపీఎస్, పీఎస్ యూ ఉద్యోగుల అసోసియేషన్, గురుకుల, సొసైటీలు, డీఎస్సీ-2003 ఉపాధ్యాయుల సంఘానికి చెందిన నేతలు ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి ధన్యవాదాలు తెలియచేశారు.

## విద్యాశాఖలో పదోన్నతులు వెంటనే చేపట్టాలి: ఏపీటీఎఫ్

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** విద్యాశాఖలో పెండింగ్‌లో ఉన్న పదోన్నతులను తక్షణమే చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ (ఏపీటీఎఫ్) ప్రభుత్వాన్ని కోరింది. రాష్ట్ర సచివాలయంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి షంషేర్ సింగ్ రావత్ అధ్యక్షతన నిర్వహించిన ఏపీ సివిల్ సర్వీసెస్ జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశంలో ఉద్యోగులు, ఉపాధ్యాయుల విభజన అంశాలపై విస్తృతంగా చర్చించారు. సమావేశంలో ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శులు వినయ్ చంద్, గౌతమ్‌తో పాటు 16 ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఏపీటీఎఫ్ తరపున రాష్ట్ర అధ్యక్షుడు జి. హృదయరాజు, ప్రధాన కార్యదర్శి ఎస్. చిరంజీవి హాజరయ్యారు.

సమావేశంలో ఉద్యోగులు, ఉపాధ్యాయుల విభజనకు సంబంధించిన ప్రభుత్వ ముసాయిదాపై సమగ్ర అధ్యయనం అనంతరం తమ అభిప్రాయాలను సమర్పిస్తామని ఏపీటీఎఫ్ తెలిపింది. విభజన ప్రక్రియకు ముందు అన్ని శాఖల హెచ్‌వోడీలతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించాలని, అన్ని శాఖల్లో పదోన్నతులు చేపట్టినప్పటికీ విద్యాశాఖలో మాత్రమే పదోన్నతులు నిలిచిపోవడం ఆందోళనకరమని పేర్కొంది. పంచాయతీరాజ్, ప్రభుత్వ యాజమాన్యంలోని పోస్టులన్నింటినీ లోకల్ క్యాడర్‌లోకి తీసుకురావాలని, జూన్ 25తో ముగియనున్న ఉద్యోగుల ఫ్రీజ్ గడువును పొడిగించాలని కోరింది.

ఉద్యోగుల విభజనలో స్పౌజ్, కిడ్నీ డయాలసిస్ వంటి ప్రత్యేక పరిస్థితులను పరిగణనలోకి తీసుకోవాలని, బహుళ జిల్లాలుగా విభజన జరిగిన ప్రాంతాల్లో ఉద్యోగుల కేటాయింపుపై స్పష్టత ఇవ్వాలని సంఘం డిమాండ్ చేసింది. సీనియారిటీ నిర్ణయంలో ఫీడర్ కేడర్‌ను పరిగణనలోకి తీసుకోవడంతో పాటు ఉద్యోగులు, ఉపాధ్యాయుల కేటాయింపుకు సంబంధించిన సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక అధికార ప్రతినిధిని నియమించాలని కోరింది. జూన్ 30న పదవీ విరమణలతో ఏర్పడే ఖాళీలను భర్తీ చేసేందుకు జూలై 5న పదోన్నతులు నిర్వహించే అంశాన్ని అధికారులు సూచనప్రాయంగా

## పీహెచ్.డి. పట్టా సాధించిన డా. జయరాంను అభినందించిన మంత్రి అచ్చెన్నాయుడు



**నిమ్మాడ (జర్నలిస్ట్ ఫైల్):** కోటబొమ్మాళి మండలం అక్కయ్యవలస గ్రామానికి చెందిన డా. ఐ. జయరాం ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, గుంటూరు నుండి పీహెచ్.డి. పట్టా పొందిన సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. ప్రస్తుతం కోటబొమ్మాళి మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చరిత్ర ఉపన్యాసకుడిగా విధులు నిర్వహిస్తున్న డా. జయరాం ఉన్నత విద్యలో డాక్టరేట్ పట్టా సాధించడం జిల్లాకు, ముఖ్యంగా కోటబొమ్మాళి మండలానికి గర్వకారణమని మంత్రి పేర్కొన్నారు. ఉద్యోగ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ పరిశోధనా రంగంలోనూ ప్రతిభ కనబరచి పీహెచ్.డి. పట్టా సాధించడం అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా నిమ్మాడ క్యాంపు కార్యాలయంలో డా. జయరాంను మంత్రి అచ్చెన్నాయుడు ప్రత్యేకంగా అభినందించారు. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన యువత ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని కృషి చేస్తే అత్యున్నత శిఖరాలను అధిరోహించగలరని డా. జయరాం నిరూపించారని మంత్రి అన్నారు. ఆయన భవిష్యత్తులో విద్యా, పరిశోధనా రంగాల్లో మరిన్ని విజయాలు సాధించాలని మంత్రి ఆకాంక్షించారు.

## హజ్-2027 దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** భారత ప్రభుత్వ మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని హజ్ కమిటీ ఆఫ్ ఇండియా విడుదల చేసిన హజ్--2027 (1448 హిజ్రీ) నోటిఫికేషన్‌ను రాష్ట్రంలోని ముస్లిం సోదర సోదరీమణులు సద్వినియోగం చేసుకోవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ షేక్ హసన్ బాషా పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్ సహకారంతో మైనారిటీల సంక్షేమానికి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందని ఆయన తెలిపారు. హజ్ యాత్రికులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించేందుకు రాష్ట్ర హజ్ కమిటీ కట్టుబడి ఉందన్నారు. హజ్-2027 దరఖాస్తులను 22 జూన్ 2026 నుండి 20 జూలై 2026 రాత్రి 11:59 గంటల వరకు ఆన్‌లైన్‌లో సమర్పించవచ్చని పేర్కొన్నారు. దరఖాస్తుదారులు హజ్ సువిధ యాప్ లేదా హజ్ కమిటీ ఆఫ్ ఇండియా అధికారిక వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. దరఖాస్తుతో పాటు 31-12-2027 వరకు చెల్లుబాటు అయ్యే భారతీయ పాస్‌పోర్ట్, తెలుపు నేపథ్యంతో పాస్‌పోర్ట్ సైజు ఫోటో, బ్యాంక్ పాస్‌బుక్ లేదా రద్దు చేసిన చెక్కు, చిరునామా ధృవీకరణ పత్రం అప్లోడ్ చేయాల్సి ఉంటుందని తెలిపారు.

# కన్నార్పకుండా అబద్దాలు... కులచిచ్చు రాజకీయాలు

- డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లక్ష్యంగా గొడ్డలి పార్టీ కుట్రలు
- ఘోరాలు చేస్తారు... ప్రజలను మభ్యపెట్టేందుకు గుళ్లు తిరుగుతారు
- గేట్లు రిపేర్ చేయించలేని వాళ్లు ఇరిగేషన్ లిఫ్ట్ లు గురించి మాట్లాడుతున్నారు
- గొడ్డలి పార్టీకి విధ్వంసమే విజన్... ఫేక్ ప్రచారమే విధానం... రప్పా రప్పా రాజకీయాలే మేనిఫెస్టో
- జొన్నగిరి సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు



**కర్నూలు అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** కన్నార్పకుండా అబద్దాలు ఆడడం... కుల చిచ్చు రాజేసి రాజకీయాలు చేయడం గొడ్డలి పార్టీకి అలవాటుగా మారిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విమర్శించారు. బుధవారం జొన్నగిరిలో జరిగిన బహిరంగ సభలో రాష్ట్రంలో జరుగుతున్న వివిధ రాజకీయ పరిణామాలపైనా, ప్రభుత్వం మీద జరుగుతున్న కుట్రలు, దుష్ప్రచారంపై సీఎం స్పందించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ...“ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పై గొడ్డలి పార్టీ లేనిపోని దుష్ప్రచారం చేస్తోంది. గొడ్డలి పార్టీ నేతలు పవన్ కళ్యాణ్ ను టార్గెట్ చేసుకుని పని గట్టుకుని కుట్రలు పన్నుతున్నారు. విజయవాడ సాయికృష్ణ అదృశ్యం ఘటనలో కులాలను ఆపాదిస్తూ విషం చిమ్ముతున్నారు. కన్నార్పకుండా అబద్దాలు చెప్పటంలో గొడ్డలి పార్టీ నాయకుడు దిట్ట. అన్ని ఘటనలకూ కులం రంగు పూసి రెచ్చగొడుతున్నారు. తప్పులు చేయడం... ప్రజలను మభ్యపెట్టడం గొడ్డలి పార్టీ నాయకుడికి అలవాటు. తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి లడ్డూ ప్రసాదాన్ని అపవిత్రం చేసేలా కల్తీ నెయ్యిని గత ప్రభుత్వంలోని పాలకమండలి వాడింది. లడ్డూ ప్రసాదం విషయంలో గొడ్డలి పార్టీ పాలనలో చేసిన ఘాతుకాలు బయట పడ్డాయి... ఇప్పుడు ప్రజలను మభ్యపెట్టేందుకు గొడ్డలి పార్టీ నాయకుడు దేవాలయాల చుట్టూ తిరుగుతున్నాడు. గొడ్డలి పార్టీ నాయకుడి కుట్రలన్నీ బయటపడ్డాయి... ఇప్పుడు ఎన్ని దండాలు పెట్టినా లాభం లేదు. గొడ్డలి పార్టీ నాయకుడు ఆచరించే మతాన్ని అంతా గౌరవిస్తున్నాం... కానీ వాళ్లు దేవాలయాల పవిత్రతను దెబ్బతీసే ప్రయత్నం చేస్తున్నారు. చూస్తూ ఊరుకోం.”అని సీఎం చంద్రబాబు అన్నారు.

**గంజాయి, బ్లేడ్ బ్యాచ్ లకు అండగా గొడ్డలి పార్టీ:**
“గత పాలకులు ఒక్క టీచర్ పోస్టు కూడా భర్తీ చేయలేదు. కానీ డీఎస్సీ నియామకాలపై బురద చల్లుతున్నారు. పేపర్ లీక్ అయ్యిందని ఒకసారి, పోస్టులు ఇవ్వలేదని మరోసారి ఇలా లేని పోని దుష్ప్రచారం చేస్తూనే ఉన్నారు. డీఎస్సీ నిర్వహణ, టీచర్ పోస్టుల భర్తీపై సవాలు విసిరితే గొడ్డలి పార్టీ తోక ముడిచింది. వారంలో సీపీఎస్ రద్దు చేస్తామని గత పాలకులు అన్నారు. అధికారంలోకి వచ్చాక ఎన్ని వారాలు గడిచినా పట్టించుకోలేదు. హామీ ఇవ్వకున్నా 10,800 మంది ఉద్యోగులను సీపీఎస్ నుంచి పాత పెన్షన్ స్కీమ్ కు తీసుకువచ్చాం. ఈ నిర్ణయం వల్ల ఒక్కొక్కరికీ గరిష్టంగా రూ.3 కోట్ల వరకూ ప్రయోజనం కలుగుతుంది. ఉద్యోగులకు మేలు చేయాలనే ఉద్దేశ్యంతో ఈ నిర్ణయం తీసుకున్నాం. రాజకీయ ముసుగు వేసుకున్న గొడ్డలి పార్టీ గంజాయి, బ్లేడ్ బ్యాచ్ లకు అండగా నిలుస్తోంది. యువకులను చెడు మార్గం పట్టించి... రాజకీయ అవసరాలకు వాడుకుని బలి చేస్తోంది. ఇది ఫ్యాక్షన్ నేతల మైండ్ సెట్. గొడ్డలి పార్టీకి విధ్వంసమే విజన్... ఫేక్ ప్రచారమే విధానం...రప్పా రప్పా రాజకీయాలే మేనిఫెస్టో. బాబాయి మర్డర్ నుంచి మొన్నటి పాస్టర్ రోడ్డు ప్రమాదం వరకు వాళ్లు కుట్రలనే నమ్ముకున్నారు. పోస్టర్లకు జంతు బలులు ఇవ్వటం గొడ్డలి పార్టీ నైజం. వారి రప్పా రప్పా రాజకీయాలు చూసేందుకు మేం సిద్ధంగా లేం. గొడ్డలి పార్టీకి భవిష్యత్తు లేదు.”అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

**సీమకు ఏం చేశారో గొడ్డలి పార్టీ చెప్పుకోగలదా..?:**
“సీమ ప్రజలకు ఏం చేసిందో గొడ్డలి పార్టీ సమాధానం చెప్పగలదా...? ప్రాజెక్టులు తెచ్చి, ఫ్యాక్షన్ అంతం చేసింది ప్రజా ప్రభుత్వమే. ఎన్జీటీలో స్టే వెకెట్ చేయించలేని వ్యక్తులు రాయలసీమ లిఫ్ట్ గురించి మాట్లాడుతున్నారు. నీళ్లు ఇస్తామని సెట్టింగులతో గేట్లు పెట్టి తీసేశారు. సీమకు నీళ్లిచ్చే విషయంలో వారికి చిత్తశుద్ధి లేదు. కనీసం ప్రాజెక్టు గేట్లు కూడా మరమ్మత్తులు చేయించలేక పోయారు. కూటమి ప్రభుత్వం ప్రాధాన్యతల వారీగా ప్రాజెక్టుల నిర్మాణం చేపడుతోంది. ఇరిగేషన్ క్యాలెండర్ ఇచ్చింది. కర్ణాటకతో కలిసి తుంగభద్రకు కొత్త గేట్లు ఏర్పాటు చేశాం. 2019 తర్వాత విధ్వంస పాలన వల్ల ఏపీకి కోలుకోలేని నష్టం జరిగింది. రాష్ట్రానికి పరిశ్రమలు, ఆదాయం తేవాలని మేం ఆలోచిస్తుంటే... గొడ్డలి పార్టీ మాత్రం రాత్రిపగలు కుట్రలు చేస్తోంది. కులం ప్రాంతం, మతం, వర్గాల వారీగా విడదీసేలా విషం చిమ్ముతోంది. గొడ్డలి పార్టీ నేతలు చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొడతాం. వాస్తవాలను వెల్లడిస్తూ ఇప్పుడు ప్రోగ్రెస్ రిపోర్టులు జారీ చేస్తాం.”అని సీఎం చంద్రబాబు చెప్పారు.

## ధర్మవరంలో సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన మంత్రి సత్యకుమార్



**ధర్మవరం (జర్నలిస్ట్ ఫైల్) :** ధర్మవరంలోని ఎన్డీఏ కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే వై. సత్యకుమార్ యాదవ్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గానికి చెందిన 36 మంది లబ్ధిదారులకు రూ.22,66,169 విలువైన చెక్కులను అందజేశారు.

ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ ప్రజల కష్టసుఖాల్లో అండగా నిలవడం, అవసర సమయంలో భరోసా కల్పించడం ప్రజాప్రతినిధుల బాధ్యత అని అన్నారు. అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ప్రభుత్వం చేయూత అందిస్తోందని తెలిపారు. వైద్య చికిత్స కోసం ఎవరూ ఆర్థిక కారణాలతో ఇబ్బందులు పడకూడదన్న లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు. ఇప్పటి వరకు ధర్మవరం నియోజకవర్గంలో 950 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.9.89 కోట్లకు పైగా ఆర్థిక సహాయాన్ని, ఎల్‌వోసీల ద్వారా అందజేసినట్లు మంత్రి వెల్లడించారు. ప్రజల ఆరోగ్య రక్షణకు, ఆర్థిక భద్రతకు కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, అవసరమైన ప్రతి కుటుంబానికి అండగా నిలుస్తుందని తెలిపారు.

## ఓటరు నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

- టీడీపీ జిల్లా సమీక్ష సమావేశంలో నేతల పిలుపు



**గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్):** జిల్లా పార్టీ కార్యాలయంలో బుధవారం జిల్లా టీడీపీ అధ్యక్షుడు పిల్లి మాణిక్యరావు అధ్యక్షతన జరిగిన జిల్లా నెలవారీ సమీక్ష సమావేశంలో పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్, తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్, గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్, జిల్లా ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పిల్లి మాణిక్యరావు మాట్లాడుతూ ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో పార్టీ యంత్రాంగం పూర్తిస్థాయిలో పాల్గొని ఓటర్ల నమోదు ప్రక్రియను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కొత్త ఓటర్ల నమోదు, ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. పార్టీ అధిష్ఠానం చేపట్టే ప్రతి కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో సమర్థంగా అమలు చేయాలని, ప్రజా సమస్యలపై పోరాడుతూ పార్టీని మరింత బలోపేతం చేయాలని కోరారు.

పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ మాట్లాడుతూ గత ప్రభుత్వ విధానాల కారణంగా రాష్ట్రం అప్పుల ఊబిలో చిక్కుకుపోయిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పాలనా వ్యవస్థలను గాడిలో పెడుతూ సంక్షేమం, అభివృద్ధిని సమాంతరంగా ముందుకు తీసుకెళ్తోందని పేర్కొన్నారు. గత రెండేళ్లలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను పార్టీ నాయకులు గడపగడపకు తీసుకెళ్లి ప్రజలకు వివరించాలని సూచించారు. తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ బూత్ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ప్రతి కార్యకర్త ఎస్ఐఆర్ కార్యక్రమంలో పాల్గొని ఓటరు ధృవీకరణ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి ప్రతిపక్షం అసహనం వ్యక్తం చేస్తోందని విమర్శించారు. రాష్ట్రంలో విభేదాలు సృష్టించే ప్రయత్నాలను ప్రజలు తిప్పికొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. సమావేశంలో పలువురు జిల్లా నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## అర్హులంతా ఓటరుగా నమోదు కావాలి: ఎమ్మెల్సీ ఆలపాటి



- ఇంటింటా ఓటర్ వెరిఫికేషన్ కార్యక్రమాన్ని పరిశీలించిన ఆలపాటి

**తెనాలి (జర్నలిస్ట్ ఫైల్) :** ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి అర్హుడూ ఓటరుగా నమోదు కావడంతో పాటు తన ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ పిలుపునిచ్చారు. తెనాలి పట్టణంలోని సుల్తానాబాద్ ప్రాంతంలోని పలు వార్డుల్లో కొనసాగుతున్న ఓటర్ వెరిఫికేషన్ కార్యక్రమాన్ని బుధవారం ఆయన ఇంటింటికి వెళ్లి పరిశీలించారు. ఓటర్ల జాబితాలో పేర్ల నమోదుతో పాటు వివరాల సవరణ ప్రక్రియను పరిశీలించి అధికారులకు, కార్యకర్తలకు పలు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి ఓటరు జాబితా స్వచ్ఛంగా, ఖచ్చితంగా ఉండటం ఎంతో అవసరమన్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఓటరుగా నమోదు కావాలని, కొత్తగా 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న యువత ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఓటు హక్కు ద్వారా ప్రజలు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేయగలరని, మంచి పాలనను ఎన్నుకునే శక్తి ఓటులోనే ఉందన్నారు.

అదేవిధంగా కుటుంబాల్లో మరణించిన వారి పేర్లు ఓటరు జాబితాలో ఉంటే వాటిని తొలగించేందుకు సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని కోరారు. అలాగే కొత్తగా ఓటు హక్కు పొందాలనుకునే వారు వెంటనే నమోదు ప్రక్రియ పూర్తి చేసుకోవాలని సూచించారు. ప్రజలు తమ ఓటు హక్కుపై అవగాహన పెంచుకుని ప్రజాస్వామ్య పరిరక్షణలో భాగస్వాములు కావాలని ఆయన అన్నారు.

ఓటర్ వెరిఫికేషన్ కార్యక్రమంలో బూత్ లెవల్ అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఓటరు జాబితా సక్రమంగా ఉండేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ విజ్ఞప్తి చేశారు.

## ఎస్ఆర్ఎం, హరుకా క్లీన్ ఎనర్జీల నడుమ ఎంవోయూ



**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్):** ఏపీ ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయం బుధవారం కీలక నిర్ణయం తీసుకుంది. గ్రీన్ హైడ్రోజన్ తయారీ రంగంలో అనుభవమున్న ముంబయికి చెందిన హరుకా క్లీన్ ఎనర్జీ ప్రైయివేట్ లిమిటెడ్ తో వ్యూహాత్మక అవగాహన ఒప్పందం (ఎంవోయూ) చేసుకుంది. బుధవారం సాయంత్రం యూనివర్సిటీలో జరిగిన అవగాహన ఒప్పంద కార్యక్రమానికి హరుకా ఎనర్జీస్ డైరెక్టర్లు రవీంద్ర మదన్మోహన్ సిన్హా, కవీంద్ర సిన్హా, సలహాదారు డాక్టర్ రవి వేదంలు హాజరై ఎస్ఆర్ఎం యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య సతీష్ కుమార్, ఎస్ఆర్ఎం గ్రూప్ విద్యా సంస్థల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (రీసెర్చ్) ఆచార్య డి నారాయణరావులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వీధి లైట్లను గ్రీన్ హైడ్రోజన్తో వెలిగించే సాంకేతికతను ప్రయోగాత్మకంగా వివరించారు. ఈ తరహా సాంకేతికతను అభివృద్ధి పర్చడంలోనూ, వీధిలైట్లకు గ్రీన్ హైడ్రోజన్ ను అనుసంధానం చేసి వెలుగులు నింపే ప్రక్రియను ప్రవేశ పెట్టే విషయంలోనూ పరస్పర సహకారం కోరుకుంటూ రెండు సంస్థల మధ్యా అవగాహన ఒప్పందం జరిగినట్లు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆచార్య నారాయణరావు పేర్కొన్నారు.

ప్రస్తుతం మన దేశంలో వీధి లైట్లను విద్యుత్తు సరఫరా ద్వారా వెలిగిస్తున్నారు. కొన్ని చోట్ల సోలార్ పవర్ ద్వారా వీధి లైట్లను వెలిగిస్తున్నారు. అయితే గ్రీన్ హైడ్రోజన్ వాడకం ద్వారా సరసమైన ధరకే వీధి లైట్లకు విద్యుత్తు సరఫరా చేయవచ్చని హరుకా ఎనర్జీ కంపెనీ పేర్కొంటుంది. ఈ టెక్నాలజీని అభివృద్ధి చేయడానికి ఎస్ఆర్ఎం వర్సిటీ సహకారాన్ని కోరింది. దీనికి అంగీకరించిన ఎస్ఆర్ఎం వర్సిటీ యాజమాన్యం ఎంవోయూకి ఆమోదం తెలిపింది. బుధవారం జరిగిన ఎంవోయూ కార్యక్రమంలో యూనివర్సిటీ ఉప కులపతి ఆచార్య సీహెచ్ సతీష్ కుమార్ ఎంవోయూ ఉద్దేశాన్ని వివరించారు. అనంతరం యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ వినాయక్, హరుకా ఎనర్జీస్ డైరెక్టర్ రవీంద్ర సిన్హాలు ఎంవోయూ పత్రాలపై సంతకాలు చేశారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ జతింద్ర కుమార్ దాస్ , హరుకా ఎనర్జీ ముఖ్య సలహాదారు డాక్టర్ రవి వేదం పాల్గొన్నారు.

# ఉద్యోగుల సమస్యల పరిష్కారం ఏపీ ఎన్జీజీవోతోనే సాధ్యం

- మెమో-57 అమలు వెనుక ఎ.విద్యాసాగర్ అపూర్వ కృషి
- 11 వేల మంది ఉద్యోగులు జీవితాలకు బలమైన భరోసా
- జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు డి.సత్యనారాయణ రెడ్డి, పి.రమేష్



**విజయవాడ (జర్నలిస్ట్ ఫైల్):** ఉద్యోగులకు మేలు జరిగేలా పదవీ విరమణ వయసు పెంపు పాత పెన్షన్ విధానం అమలు పై రాష్ట్ర కేబినెట్ మెమో--57 అమలుద్వారా సుమారు 11 వేల మంది ఉద్యోగులు, వారి కుటుంబాలకు జీవితాంతం భరోసా కల్పించే నిర్ణయం అమలులోకి రావడం లో తీవ్ర కృషి చేసిన ఏపీ ఎన్జీజీవో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, జేఏసీ చైర్మన్ ఎ.విద్యాసాగర్ ప్రధాన కార్యదర్శి డి వి రమణ లకు జే ఏ సి నాయకులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని సంఘ జిల్లా అధ్యక్షుడు డి.సత్యనారాయణ రెడ్డి, కార్యదర్శి పి.రమేష్ అన్నారు

కాబినెట్ సమావేశం లో ఉద్యోగులకు ప్రయోజనం కలిగించే నిర్ణయాలు తీసుకోవడం లో నిరంతరం కృషి చేసిన ఏపీ ఎన్ జి జి ఓ రాష్ట్ర అధ్యక్షులు ఎ.విద్యాసాగర్ ను జిలా నగర కార్యవర్గ సభ్యులు బుధవారం ఎన్జిఓ హోమ్ లో ఘనం సన్మానించి జిల్లా ఉద్యోగుల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు.

ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు డి సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ మెమో--57 సమస్య అనేక సంవత్సరాలుగా వేలాది మంది ఉద్యోగులను ఆందోళనకు గురిచేస్తున్న అంశమని, ఈ సమస్య పరిష్కారం కోసం రాష్ట్ర అధ్యక్షుడు విద్యాసాగర్ గారు మొదటి నుంచి ప్రత్యేక చొరవ తీసుకుని ముందుకెళ్లారన్నారు. ఉద్యోగుల న్యాయమైన డిమాండ్‌ను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంలో, సంబంధిత అధికారులతో వరుస సమావేశాలు నిర్వహించడంలో, సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా కృషి చేయడంలో ఆయన కీలక పాత్ర పోషించారని కొనియాడారు. నిరంతరంగా సాగిన పోరాటంలో ఎన్నో ఆటంకాలు ఎదురైనప్పటికీ, ఏమాత్రం వెనుకడుగు వేయకుండా ఉద్యోగుల హక్కుల కోసం పోరాడిన విద్యాసాగర్ నాయకత్వం అభినందనీయమని పేర్కొన్నారు. కార్యదర్శి పి. రమేష్ మాట్లాడుతూ రెండు దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న సమస్యకు రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం లభించడం ఆయన పట్టుదల, దూరదృష్టి, అంకితభావానికి నిదర్శనమన్నారు. “నేను వ్యక్తి కోసం కాదు... వ్యవస్థ కోసం పని చేస్తాను. అప్పుడే నాకు ఆత్మసంతృప్తి కలుగుతుంది” అనే సిద్ధాంతంతో పనిచేస్తున్న విద్యాసాగర్ ఉద్యోగుల సంక్షేమాన్ని ఎల్లప్పుడూ ప్రథమ ప్రాధాన్యంగా భావిస్తారని తెలిపారు. ఆయన ఆలోచనలు, కార్యాచరణ వల్లే వేలాది కుటుంబాలకు నేడు భరోసా లభించిందన్నారు. మెమో--57 అమలు ఉద్యోగుల చరిత్రలో ఒక మైలురాయిగా నిలుస్తుందని, ఈ విజయానికి నాయకత్వం వహించిన రాష్ట్ర అధ్యక్షుడు విద్యాసాగర్ సేవలు చిరస్థాయిగా గుర్తుండిపోతాయని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఆయన నాయకత్వంలో సంఘం మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

నగర అధ్యక్షులు సి వి ఆర్ ప్రసాద్ మాట్లాడుతూ మెమో--57 అమలు ద్వారా ప్రయోజనం పొందిన 11 వేల మంది ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యుల తరపున విద్యాసాగర్ కి మరోసారి హృదయపూర్వక కృతజ్ఞతలు, అభినందనలు తెలియజేస్తున్నామన్నారు. ప్రభుత్వరంగ సంస్థలు, కార్పొరేషన్లు, సొసైటీలు తదితరాల రెగ్యులర్ ఉద్యోగులు పదవీ విరమణ వయసును 60 ఏళ్ల నుంచి 62 ఏళ్లకు పెంచడం వెనుక కూడా విద్యాసాగర్ కృషిఉందని.. ఈ నిర్ణయం వల్ల జిల్లాలో దాదాపు వెయ్యిమందికి ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు .ఉద్యోగుల సమస్యల పరిష్కారం ఏపీ ఎన్ జీ జి ఓ సంఘం తోనే సాధ్యమని మరో సారి రుజువైందని అన్నారు. విద్యాసాగర్ ను అభినందించిన వారిలో జిల్లా కార్యవర్గ సభ్యులు వేమూరి ప్రసాద్ బి సతీష్ కుమార్ బి వి రమణ రామకృష్ణ నగర కార్యవర్గ సభ్యులు బి.రాజశేఖర్ ఎస్ కె నజీరుద్దీన్ శివశంకర్ కాశీం సాహెబ్ శ్రీదేవి తదితరులు ఉన్నారు.

Edited, Printed and Published by D.Ajay at Express Printers and Publishers D.No. 3-28-1, Brundavan Gardens, Guntur (A.P)-522006. RNI No. 52813/1993.
Administration Office : 126-352, Between 4th & 5th lanes , Kodandarama Nagar, Gorlavaripalem Donka, Gorantla, Guntur (AP)-522034. Ph 8106539118, 7416812467